




# ప్రజావీక్షణం
దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :328 23 శుక్రవారం అక్టోబర్ 2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari


# ఢిల్లీలో మోదీతో పోలండ్



## ప్రధాని భేటీ
## ఇండియా-పోలండ్ మధ్య కీలక ఒప్పందాలు

ఇండియా-పోలండ్ మధ్య వ్యాపార, వాణిజ్య ఒప్పందాలు ఖరారయ్యాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ మధ్య గురువారం న్యూఢిల్లీలో ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా రెండు దేశాల మధ్య అనేక ఒప్పందాలు కుదిరాయి. పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ ఇండియాలో పర్యటిస్తున్నారు. దీనిలో భాగంగా న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌజ్ వేదికగా ఇరు నేతలు, ఉన్నతాధికారుల మధ్య ఉన్నతస్థాయి చర్చలు జరిగాయి.రెండు దేశాల మధ్య వ్యాపార, వాణిజ్యాన్ని 2030కల్లా రెట్టింపు చేయాలని నేతలు నిర్ణయించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడారు.పోలండ్, ఇండియా మధ్య కొనసాగుతున్న వ్యాపార, వాణిజ్య, ద్వైపాక్షిక, వ్యూహాత్మక భాగస్వామ్యంపై హర్షం వ్యక్తం చేశారు. పోలండ్ జీడీపీ 1 ట్రిలియన్ డాలర్లు దాటినందుకు హర్షం వ్యక్తం చేశారు.

మిగతా 2 లో

## మరో 30 ఏళ్లు మీకు అధికారం రాదు..
## రాహుల్‌పై అమిత్ షా ఫైర్



- నిరసనల వేళ విదేశీ పర్యటనకు వెళ్లిన రాహుల్‌పై అమిత్ షా తీవ్ర విమర్శలు
- మరో 30 ఏళ్ల పాటు కాంగ్రెస్‌కు అధికారం దక్కదని జోస్యం
- రాహుల్ విదేశీ పర్యటనలపై బీజేపీ నేతల వరుస ఆరోపణలు
- జార్జ్ సోరోస్ నుంచి క్లాసులు తీసుకునేందుకే రాహుల్ విదేశాలకు వెళ్లారన్న సంబిత్ పాత్రా
- నిరసనలు కాదు.. గెలిచిన చోట ప్రణాళికలు చూపాలని విపక్షాలకు షా హితవు

ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో ఉండగా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆయనపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మరో మూడు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదని జోస్యం చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పై ఇండియా కూటమి దేశవ్యాప్త నిరసనలు చేపట్టిన తరుణంలో రాహుల్ విదేశాల్లో ఉండటాన్ని బీజేపీ లక్ష్యంగా చేసుకుంది.ఢిల్లీలో యమునా నది ప్రక్షాళనకు సంబంధించిన రూ.8,941 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం అమిత్ షా ప్రసంగించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "నేను మాట్లాడేది మీకు వినబడదని నాకు తెలుసు, మీరు ఎక్కడో విదేశాల్లో కూర్చున్నారు. ఎందుకు వెళ్లారో కూడా చెప్పరు, అది మీ వ్యక్తిగత విషయం.. కానీ ఢిల్లీకి తిరిగి వచ్చాక నా మాట వినండి, మరో 30 ఏళ్ల పాటు మీ వంతు రాదు" అని అమిత్ షా చురకలంటించారు. ప్రస్తుతం రాహుల్ గాంధీ నాలుగు రోజుల పర్యటన నిమిత్తం వియత్నాంలో ఉన్నట్లు సమాచారం.న్నికల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని, దీనిలో జ్ఞానేశ్ కుమార్ పాత్ర ఉందని ఆరోపిస్తూ ఇండియా కూటమి పార్టీలు ఆందోళనలు చేస్తున్న సమయంలో రాహుల్ విదేశీ పర్యటనకు వెళ్లడంపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఢిల్లీలో నిరసనల్లో అబద్ధాలు చెప్పి అలసిపోయి, రాహుల్ విహారయాత్రకు వెళ్లారని బీజేపీ ఎద్దేవా చేసింది.

మిగతా 2 లో

## బీసీ కులగణనలో తప్పులుంటే సరిచేస్తాం..
## సీఎం రేవంత్ కీలక ప్రకటన

- వివరాలు నమోదు కానివారు ప్రభుత్వానికి తెలియజేయాలని సూచన
- వచ్చే కేబినెట్‌లో కులగణన లెక్కలపై చర్చ
- ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చే అంశాన్ని పరిశీలిస్తామని హామీ
- ముదిరాజ్ నాయకులకు మరిన్ని అవకాశాలు కల్పిస్తామని హామీ
- పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్య విగ్రహాల ఏర్పాటుకు హామీ




బీసీ కులగణనలో తమ వివరాలు నమోదు కాలేదని భావించే వారు ముందుకొస్తే లెక్కలను సరిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అవసరమైతే బీసీ జనాభా లెక్కలను సవరించి, జాబితాలోకి రాని వారిని చేర్చుతామని స్పష్టం చేశారు. బీసీ వర్గాలకు సామాజిక న్యాయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకల్లో సీఎం పాల్గొని మాట్లాడారు.

మిగతా 2 లో

## సైబర్ ప్రపంచంలో వరుస దాడులు..
### పీహెచ్‌పీ నుంచి ఎస్‌బీఐ వరకు కలకలం!



ప్రపంచవ్యాప్తంగా సైబర్ భద్రతపై ఆందోళనలు పెరుగుతున్నాయి. పీహెచ్‌పీలో ప్రమాదకర లోపాలు, భారత సంస్థ ఈముద్ర సెక్యూరిటీ కీల్లో బలహీనతలు, ఏఐ టూల్స్ ద్వారా హ్యాకింగ్ దాడులు వెలుగులోకి వచ్చాయి.

మిగతా 2 లో

## చమురు ధరల సెగ..
### వరుసగా మూడో రోజూ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు!



-సెన్సెక్స్ 460.30 పాయింట్ల పతనం
-22,687.65 వద్ద ముగిసిన నిఫ్టీ
-ఐటీ, ఎఫ్ఎంసీజీ, మీడియా షేర్లలో అమ్మకాలు
లాభాల్లో ముగిసిన నిఫ్టీ ఫార్మా
-రూపాయి 30 పైసల క్షీణతతో 94.81కు పతనం

దేశీయ స్టాక్ మార్కెట్లలో నష్టాల పరంపర కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరగడంతో ద్రవ్యోల్బణంపై ఆందోళనలు పెరిగాయి. దీంతో సూచీలు వరుసగా మూడో రోజూ నష్టాల్లో ముగిశాయి. గురువారం బీఎస్ఈ సెన్సెక్స్ 460.30 పాయింట్లు పడిపోయి 73,249.39 వద్ద స్థిరపడింది.ఎన్ఎస్ఈ నిఫ్టీ 123.70 పాయింట్లు క్షీణించి 22,687.65 వద్ద ముగిసింది.

మిగతా 2 లో




## మహాసముద్రం పేరు మార్చాలనుకున్న ట్రంప్..
### సుందర్ పిచాయ్ సలహాతో వెనక్కి!

అనేక దేశాలను తాకే సముద్రాలకు పేరు మార్చడం కష్టమని పిచాయ్ చెప్పినట్లు వెల్లడి పసిఫిక్ మహాసముద్రానికి 'అమెరికన్ ఓషన్' పేరు పెట్టే అంశాన్ని ప్రస్తావించిన ట్రంప్ అట్లాంటిక్ మహాసముద్రానికి 'అమెరికన్ ఓషన్' అని పేరు పెట్టాలనే ఆలోచన చేసినట్లు ట్రంప్ వెల్లడించారు. ఈ విషయంపై గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్‌తో మాట్లాడానని, అయితే అనేక దేశాలను తాకే మహాసముద్రాలకు పేరు మార్చడం కష్టమని ఆయన చెప్పినట్లు పేర్కొన్నారు. దక్షిణ కరోలినాలో బుధవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఈ వ్యాఖ్యలు చేశారు.గతంలో గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరును 'గల్ఫ్ ఆఫ్ అమెరికా'గా మార్చిన విషయాన్ని గుర్తుచేసుకున్న ట్రంప్.. అట్లాంటిక్ మహాసముద్రం పేరు మార్చే అంశాన్ని కూడా పరిశీలించినట్లు చెప్పారు. ఈ విషయంపై పిచాయ్‌ను అడిగితే, మహాసముద్రాలు అనేక దేశాలను తాకుతాయని, అందువల్ల పేరు మార్చడం అంత సులభం కాదని చెప్పినట్లు వివరించారు. దీంతో అట్లాంటిక్ మహాసముద్రం పేరును మార్చే ఆలోచనను ప్రస్తుతానికి విరమించుకున్నట్లు తెలిపారు.అయితే పసిఫిక్ మహాసముద్రానికి 'అమెరికన్ ఓషన్' అని పేరు పెట్టే అంశాన్ని ప్రస్తావించారు.

మిగతా 2 లో

## ఆర్థిక సంక్షోభంలో అండగా నిలిచారు:
### భారత్‌కు శ్రీలంక మంత్రి ధన్యవాదాలు

-ఆర్థిక సంక్షోభంలో ఆదుకున్న భారత్‌కు శ్రీలంక మంత్రి కృతజ్ఞతలు
-2022 నాటి కష్టాల నుంచి పూర్తిగా బయటపడ్డామని వెల్లడి
-భవిష్యత్తులో రుణాల చెల్లింపుపై ఎలాంటి రిస్క్ లేదని ధీమా
-వృద్ధి కోసం 1990ల నాటి భారత సంస్కరణలను ఆదర్శంగా తీసుకుంటామని ప్రకటన
-నిలిచిపోయిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను తిరిగి ప్రారంభిస్తున్నామని వెల్లడి

తమ దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న తరుణంలో అండగా నిలిచిన భారత ప్రభుత్వానికి, భారత ప్రజలకు శ్రీలంక ప్రభుత్వం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. న్యూఢిల్లీలో జరిగిన ఒక సదస్సులో పాల్గొన్న శ్రీలంక పరిశ్రమలు, వ్యవస్థాపక అభివృద్ధి శాఖ డిప్యూటీ మంత్రి చతురంగ అబేసింఘే ఈ వ్యాఖ్యలు చేశారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో భారత్ తమకు వెన్నెముకగా నిలిచిందని ఆయన కొనియాడారు.

మిగతా 2 లో



## ఎంత వరకైనా పోరాడదాం
-వైసీపీ ముఖ్య నేతలతో ఆ పార్టీ అధినేత జగన్ భేటీ
-స్థానిక ఎన్నికలకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో చర్చ
-చంద్రబాబు ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా హింసకు పాల్పడుతోందని ఆరోపణ

వైసీపీ అధినేత జగన్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా జరుగుతున్న హింస, అక్రమాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలో ఈ భేటీ జరిగింది.

మిగతా 2 లో

## బంగారం, వెండి ధరలు స్వల్పంగా డౌన్..




-గురువారం స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు
-తెలుగు రాష్ట్రాల్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 1,46,070
-హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర 2.29 లక్షలు
-దేశ రాజధాని ఢిల్లీలో కాస్త అధికంగా ఉన్న పసిడి రేట్లు

దేశీయ మార్కెట్‌లో గురువారం బంగారం ధరలు మరోసారి స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. పసిడి ప్రియులకు ఊరటనిస్తూ ధరలు కొద్దిపాటి తగ్గుదలని నమోదు చేశాయి. ఇదే క్రమంలో బంగారం బాటలోనే వెండి ధరలు కూడా క్షీణించాయి.తెలుగు రాష్ట్రాల ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, తిరుపతిలలో బంగారం ధరలు నిలకడగా కొనసాగుతున్నాయి. 'గుడ్ రిటర్న్స్' వెబ్‌సైట్ గణాంకాల ప్రకారం, గురువారం ఉదయం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 1,46,070గా ఉండగా, 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర 1,33,890 వద్ద నమోదైంది..

మిగతా 2 లో

ప్రజావీక్షణం
దినపత్రిక

# మరో 30 ఏళ్లు మీకు అధికారం రాదు.. రాహుల్‌పై అమిత్ షా ఫైర్

మొదటిపేజీ తరువాయి

ఆయన వియత్నాం విమానంలో ఉన్నట్లుగా చెబుతున్న ఒక వీడియోను 'ఎక్స్'లో షేర్ చేస్తూ.. "రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల వెనుక ఉన్న అజెండా ఏమిటి?" అని ప్రశ్నించింది.ఇదే అంశంపై బీజేపీ నేత సంబిత్ పాత్రా మాట్లాడుతూ.. పాలన మార్పునకు కుట్ర పన్నుతున్నారని, జార్జ్ సోరోస్ నుంచి క్లాసులు తీసుకోవడానికే రాహుల్ విదేశాలకు వెళ్లారని ఆరోపించారు. కాంగ్రెస్ నేత విరామం కోసం విదేశాలకు వెళుతున్నారా? లేక తన అరాచక సహాయకారులను కలవడానికి వెళుతున్నారా? అని మరో బీజేపీ నేత ప్రదీప్ భండారీ ప్రశ్నించారు.ఈ సందర్భంగా విపక్షాల ఓట్ల దొంగతనం ఆరోపణలను కూడా అమిత్ షా తిప్పికొట్టారు. చాలా రాష్ట్రాల్లో దశాబ్దాలుగా ప్రతిపక్షాలు అధికారంలో లేకుండా పోయాయని గుర్తుచేశారు. "నిరసనలు, ప్రదర్శనలతో ఏమీ సాధించలేరు. మీరు ఎక్కడైతే ఎన్నికయ్యారో అక్కడ ప్రజల కోసం ప్రణాళికలు తీసుకురండి" అని విపక్షాలకు హితవు పలికారు.

# ఎంత వరకైనా పోరాడదాం: జగన్

మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా హింసకు పాల్పడుతోందని ఆరోపించిన జగన్, ప్రజాస్వామ్య పరిరక్షణకు న్యాయపోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు."చంద్రబాబు వ్యవస్థీకృతంగా, ఉద్దేశపూర్వకంగా హింసకు పాల్పడుతున్నారు. ప్రభుత్వాన్ని నడుపుతున్నవారే హింసకు పాల్పడటం ఎక్కడా చూసి ఉండం. పోలీసులను వాడుకుని ఈ దారుణాలన్నీ చంద్రబాబు చేయిస్తున్నారు" అని తీవ్ర స్థాయిలో విమర్శించారు. సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినా క్షేత్రస్థాయిలో పరిస్థితి మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు.క్షేత్రస్థాయిలో వైసీపీ కార్యకర్తలు, నాయకులు ధైర్యం ప్రదర్శిస్తున్నారని జగన్ ప్రశంసించారు. "క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఘటనలపై ఆధారాల సేకరణ చాలా అవసరం. పటిష్ఠ ఆధారాలను కోర్టుల ముందు ఉంచడం ద్వారా న్యాయపోరాటం చేద్దాం. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎందాకైనా పోరాటం చేద్దాం" అని జగన్ పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు.

# ఢిల్లీలో మోదీతో పోలండ్ ప్రధాని భేటీ..

## ఇండియా-పోలండ్ మధ్య కీలక ఒప్పందాలు

మొదటిపేజీ తరువాయి

ఈ అంశంపై పోలండ్ ప్రధానికి అభినందనలు తెలిపారు. ఇండియాలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా పోలండ్ కంపెనీలను ప్రధాని మోదీ ఆహ్వానించారు. పోలండ్‌లో ఇండియాకు చెందిన అనేక ఐటీ కంపెనీలు సేవలు అందిస్తున్నాయని గుర్తు చేశారు. రెండు దేశాల మధ్య ఐటీ, సైబర్ సెక్యూరిటీ అంశాల్లో మంచి సంబంధాలు కొనసాగుతున్నాయన్నారు. ఇండియా-పోలండ్ మధ్య స్టార్టప్ బ్రిడ్జి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ మాట్లాడారు. ఇండియా-పోలండ్ మధ్య సంబంధాలపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. రెండు దేశాలు ఒకదానికొకటి మద్దతుగా నిలుస్తూ, పరస్పరం ప్రయోజనం పొందాలన్నారు. ఇరు దేశాల్లో రాజకీయ సంక్షోభాలు తలెత్తినప్పుడు శాంతిలైట్లు, డ్రోన్లు ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు.ఇండియా స్థాయిని పోలండ్ ఎప్పటికీ తగ్గించబోదని ఆయన హామీ ఇచ్చారు. అరుదైన ఖనిజాలు, వనరులు వంటి విషయాల్లో ప్రతి దేశం స్వతంత్రంగా వ్యవహరించాలనే విషయాన్ని తాజా పరిణామాలు నిరూపించాయన్నారు. మరోవైపు.. రష్యా-ఉక్రెయిన్ అంశంపై ప్రధాని మోదీ స్పందించారు. ఈ యుద్ధాన్ని ఆపేందుకు అవసరమైన శాంతి ప్రక్రియలో ఇండియా కీలకంగా ఉంటుందన్నారు. శాంతి స్థాపనకు ఇండియా కట్టుబడి ఉంటుందన్నారు. అది రష్యా-ఉక్రెయిన్ యుద్ధమైనా సరే.. మిడిల్ ఈస్ట్ సంక్షోభం అయినా సరే.. శాంతిస్థాపన కోసం అవసరమయ్యే అర్థవంతమైన చర్చలకు ఇండియా మద్దతు ఇస్తుందని మోదీ అన్నారు.

## బీసీ కులగణనలో తప్పులుంటే సరిచేస్తాం..

# సీఎం రేవంత్ కీలక ప్రకటన

మొదటిపేజీ తరువాయి

వందేళ్లలో ఎవరూ చేయని సాహసం తమ ప్రభుత్వం చేసిందని, ఏడాదిలోనే కులగణన పూర్తి చేసి తొలిసారిగా బీసీల జనాభా లెక్కలను తేల్చామని అన్నారు. ఏ కులం వారైనా తమ జనాభా తక్కువగా నమోదైందని భావిస్తే సంబంధిత వివరాలు అందించాలని సూచించారు. వచ్చే కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై చర్చించి లెక్కలను మరింత పక్కాగా చేస్తామని వెల్లడించారు.తనకు అవకాశం ఉంటే తన కుర్చీ చుట్టూ బలహీనవర్గాలను కూర్చోబెట్టుకోవాలన్నదే తన ఆలోచన అని రేవంత్ రెడ్డి అన్నారు. ముదిరాజ్‌లను ప్రస్తుతం బీసీ-డీ జాబితా నుంచి బీసీ-ఏలోకి మార్చాలన్న డిమాండ్‌పైనా సీఎం స్పందించారు. ఈ అంశంపై ముదిరాజ్ నాయకులు న్యాయ నిపుణులను సంప్రదించి, ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. గంగపుత్రుల్లో ఉన్న అపోహలను కూడా తెలుసుకోవాలని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన పలువురికి పదవులు కల్పించామని, మిగిలిన నాయకులకు కూడా త్వరలో అవకాశాలు వస్తాయని హామీ ఇచ్చారు.తన పనితీరుపై మాట్లాడుతూ పరోక్షంగా గత సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. తనకు ఇంకా వయసు, ఓపిక ఉన్నాయని, తాను ఫామ్‌హౌస్‌లో పడుకునే రకాన్ని కాదని వ్యాఖ్యానించారు. పండుగ సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు. పండుగ సాయన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్న విగ్రహాలను ట్యాంక్‌బండ్ సమీపంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. బలహీనవర్గాలకు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.



# సైబర్ ప్రపంచంలో వరుస దాడులు.. పీహెచ్‌పీ నుంచి ఎస్‌బీఐ వరకు కలకలం!

మొదటిపేజీ తరువాయి

**-పీహెచ్‌పీలో రెండు తీవ్ర భద్రతా లోపాలు**

**-ఈముద్ర కీలను సెకనులోపే ఛేదించిన పరిశోధకులు**

**-నోడ్.జేఎస్, వాఁఓమూవీలోనూ భద్రతా సమస్యలు**

**-రైల్వే వినియోగదారుల డేటాపై అనుమానాలు**

**-ఏఐ టూల్‌తో 2,250కిపైగా సంస్థల లక్ష్యం**

**-ఎస్‌బీఐ ఘటనలో 3,897 మంది కస్టమర్ల రికార్డులు బహిర్గతం**

ప్రపంచవ్యాప్తంగా సైబర్ భద్రతపై ఆందోళనలు పెరుగుతున్నాయి. పీహెచ్‌పీలో ప్రమాదకర లోపాలు, భారత సంస్థ ఈముద్ర సెక్యూరిటీ కీల్లో బలహీనతలు, ఏఐ టూల్స్ ద్వారా హ్యాకింగ్ దాడులు వెలుగులోకి వచ్చాయి. మరోవైపు ఎస్‌బీఐకి చెందిన 3,897 మంది కస్టమర్ల రికార్డులు బహిర్గతమైనట్లు బ్యాంకు ధ్రువీకరించింది. గత 24 గంటల్లో వరుసగా బయటపడిన ఈ ఘటనలు డిజిటల్ వ్యవస్థల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.పీహెచ్‌పీలో ప్రమాదకర లోపాలుప్రపంచంలోని దాదాపు 70 శాతం వెబ్‌సైట్లు పీహెచ్‌పీని ఉపయోగిస్తున్నట్లు డబ్ల్యూ3టెక్ అంచనా. ఈ ప్రోగ్రామింగ్ భాషలో గుర్తించిన రెండు కీలక లోపాలను ఫ్రూ2ఫ్లవశ్రీశ్రీ'గా పిలుస్తున్నారు. వీటి ద్వారా హ్యాకర్లు ప్రభావిత వెబ్ సర్వర్లపై నియంత్రణ సాధించే ప్రమాదం ఉంది. అమెరికా జాతీయ భద్రతా సంస్థ ఎన్ఎస్ఏ, ఎఫ్‌బీఐ వెంటనే భద్రతా అప్‌డేట్లు ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించాయి. అప్‌డేట్ సాధ్యం కాకపోతే సమస్య పరిష్కారమయ్యే వరకు వ్యవస్థలను ఆఫ్‌లైన్‌లో ఉంచాలని హెచ్చరించాయి. పీహెచ్‌పీ ఫౌండేషన్ అక్టోబర్ 21న అత్యవసర అప్‌డేట్‌ను విడుదల చేసింది.ఈముద్ర సెక్యూరిటీ కీల్లో బలహీనతలు భారత డిజిటల్ సర్టిఫికెట్ సంస్థ ఈముద్ర ఉపయోగించిన ఎనిమిది ప్రైవేట్ కీలు అత్యంత బలహీనంగా ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఒక్క బ్రైట్‌తో సూచించగల సంఖ్యలుగా ఉన్న ఈ కీలను సెకనులోపే ఛేదించగలిగారు. ఇలాంటి లోపాలు నకిలీ సర్టిఫికెట్ల జారీకి, అసలైన వెబ్‌సైట్ల పేరుతో మోసాలకు దారితీయవచ్చు.యాపిల్, గూగుల్, మొజిల్లా ప్రభావిత సర్టిఫికెట్లను తమ బ్రౌజర్లలో బ్లాక్ చేశాయి. క్లౌడ్‌ఫ్లేర్ కూడా అత్యవసర భద్రతా చర్యలు చేపట్టింది. ఎనిమిది సర్టిఫికెట్లలో ఒక్కటే వాస్తవ వినియోగంలో ఉందని, వాటితో వ్యక్తిగత వెబ్‌సైట్లకు సర్టిఫికెట్లు జారీ చేయలేదని ఈముద్ర తెలిపింది. వినియోగదారులు బ్రౌజర్లు, ఆపరేటింగ్ సిస్టమ్‌లను అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు.ఏఐ టూల్స్ ద్వారా హ్యాకింగ్ దాడులు నోడ్.జేఎస్‌లో నాలుగు అధిక తీవ్రత భద్రతా లోపాలను పరిష్కరిస్తూ కొత్త అప్‌డేట్లు విడుదలయ్యాయి. మరోవైపు, ఏఐ సేవలకు అనుసంధానంగా పనిచేసే వాఁఓమూవీలో హానికరమైన కోడ్‌ను చొప్పించినట్లు భద్రతా సంస్థ విజ్ వెల్లడించింది. దీనివల్ల డెవలపర్ల రహస్య సమాచారం, క్లౌడ్ ఆధారాలు, బ్రౌజర్ డేటా చోరీ అయ్యే ప్రమాదం ఉంది.క్లౌడ్ సంస్థ రైల్వేలోనూ వినియోగదారుల సున్నిత సమాచారం అనధికార వ్యక్తులకు చేరి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. వినియోగదారులు తమ ఏపీఐ కీలను, ఇతర రహస్య ఆధారాలను మార్చుకోవాలని సంస్థ సూచించింది. 2,250కిపైగా సంస్థలు లక్ష్యంచైనాతో సంబంధాలున్న హ్యాకింగ్ బృందం ఏఐ ఆధారిత టూల్‌ను ఉపయోగించి కనెక్టివైజ్ క్లౌడ్ బ్యాకప్ ద్వారా 2,250కిపైగా సంస్థల వ్యవస్థలను లక్ష్యంగా చేసుకున్నట్లు మైక్రోసాఫ్ట్ తెలిపింది. సంస్థలు అనుమానాస్పద లాగిన్‌లను పరిశీలించాలని, సంబంధిత కనెక్షన్లను నిలిపివేయాలని సూచించింది.ఎస్‌బీఐపై జరిగిన సైబర్ దాడిలో 3,897 మంది కస్టమర్ల రికార్డులు బహిర్గతమైనట్లు బ్యాంకు ధ్రువీకరించింది. వరుస ఘటనల నేపథ్యంలో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్లు, బలమైన సెక్యూరిటీ కీలు, నిరంతర పర్యవేక్షణ అత్యంత కీలకంగా మారాయి.

# బంగారం, వెండి ధరలు స్వల్పంగా డౌన్..

దేశంలోని ఇతర ప్రధాన నగరాల్లోనూ దాదాపు ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ముంబై, బెంగళూరు, కోల్‌కతా నగరాల్లో 24 క్యారెట్ల బంగారం ధర 1,46,070 వద్ద ట్రేడ్ అవుతుండగా, దేశ రాజధాని ఢిల్లీలో మాత్రం స్వల్పంగా అధికంగా 1,46,220 వద్ద నమోదైంది.మరోవైపు వెండి ధరలు కూడా స్వల్పంగా దిగివచ్చాయి. కిలో వెండిపై సుమారు 100 వరకు ధర తగ్గింది. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ బులియన్ మార్కెట్లలో కిలో వెండి ధర ?2.29 లక్షలుగా ఉంది. అయితే, అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, స్థానిక పన్నులను బట్టి బంగారం, వెండి ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు చోటుచేసుకుంటాయి. ఈ నేపథ్యంలో, కొనుగోలుదారులు తాజా ధరలను నిర్ధారించుకోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు.

## మహాసముద్రం పేరు మార్చాలనుకున్న ట్రంప్..

# సుందర్ పిచాయ్ సలహాతో వెనక్కి!

మొదటిపేజీ తరువాయి

అట్లాంటిక్, పసిఫిక్ మహాసముద్రాలకు మాత్రమే అమెరికా పేరు పెట్టే విషయాన్ని పరిశీలిస్తానని అన్నారు.ఇరాన్‌తో ఉద్రిక్తతల గురించి మాట్లాడుతూ హర్మూజ్ జలసంధిని 'ట్రంప్ స్ట్రెయిట్'గా పిలుస్తున్నట్లు ట్రంప్ వ్యాఖ్యానించారు. 'గల్ఫ్ ఆఫ్ మెక్సికో' పేరును మార్చినప్పుడు దీని పేరును ఎందుకు మార్చకూడదని ప్రశ్నించారు. ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన హర్మూజ్ జలసంధి ప్రస్తుతం అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల్లో ప్రధాన అంశంగా ఉంది.2025 జనవరిలో అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన కొన్ని రోజులకే ట్రంప్ గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరును 'గల్ఫ్ ఆఫ్ అమెరికా'గా మార్చుతూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ తర్వాత అమెరికా వినియోగదారుల కోసం గూగుల్ మ్యాప్స్‌లోనూ కొత్త పేరు కనిపించడం ప్రారంభమైంది. ఇటీవల ఓ సరస్సుకు 'లేక్ అమెరికా' అని పేరు పెట్టినట్లు కూడా ట్రంప్ సభలో చెప్పారు.చెన్నైలో జన్మించిన సుందర్ పిచాయ్ ట్రంప్‌ను పలుమార్లు కలిశారు. 2025 జనవరిలో ట్రంప్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన పిచాయ్.. అదే ఏడాది సెప్టెంబరులో వైట్‌హౌస్‌లో జరిగిన టెక్నాలజీ కంపెనీల అధిపతుల విందులోనూ పాల్గొన్నారు.

# కంచికచర్ల ఎంపీటీసీ-3 జనసేన అభ్యర్థిగా నాయిని త్రివేణి నామినేషన్ దాఖలు

కంచికచర్ల అక్టోబర్ 22. (ప్రజా వీక్షణం)

కంచికచర్ల: ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలంలో ఎంపీటీసీ ఎన్నికల సందడి నెలకొంది. ఇందులో భాగంగా కంచికచర్ల జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు నాయిని సతీష్ సతీమణి నాయిని త్రివేణి, కంచికచర్ల ఎంపీటీసీ-3 స్థానానికి కూటమి బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. కూటమి మద్దతుతో ఆమె ఎన్నికల బరిలో నిలవడంతో స్థానికంగా రాజకీయంగా ఆసక్తి నెలకొంది. ఎన్నికల్లో అభ్యర్థుల ప్రచారం, రాజకీయ పరిణామాలు ఎలా ఉండనున్నాయోనని స్థానికంగా చర్చ సాగుతోంది.



# చమురు ధరల సెగ..

## వరుసగా మూడో రోజూ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు!

మొదటిపేజీ తరువాయి

ఐటీ, ఎఫ్ఎంసీజీ, మీడియా షేర్లు ఎక్కువగా నష్టపోయాయి. అయితే మార్కెట్ మొత్తం బలహీనంగా ఉన్నప్పటికీ ఫార్మా రంగం మాత్రం సానుకూల పనితీరు కనబరిచింది. నిఫ్టీ ఫార్మా సూచీ లాభాల్లో ముగిసింది. నిఫ్టీ షేర్లలో నెస్లే ఇండియా, ఎటర్నల్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్ ఎక్కువగా నష్టపోయాయి.మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లలోనూ అమ్మకాలు కొనసాగాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.87 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 1.17 శాతం పడిపోయాయి. ముడి చమురు ధరలు పెరగడం వల్ల దిగుమతి వ్యయం, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు పెరిగే అవకాశం ఉందన్న ఆందోళనలు ఇన్వెస్టర్లలో నెలకొన్నాయి. దీనివల్ల భవిష్యత్తులో వడ్డీ రేట్లపై నిర్ణయాలు కూడా ప్రభావితమయ్యే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడ్డారు.మొత్తం మార్కెట్ ధోరణి బలహీనంగానే ఉందని విశ్లేషకులు పేర్కొన్నారు. 22,600 స్థాయి కీలక మద్దతుగా ఉండగా, పైవైపు 22,800, 23,000 స్థాయిల వద్ద నిరోధం ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. నిఫ్టీ 22,600 కంటే దిగువకు పడిపోతే కొనుగోలు పొజిషన్లను సమీక్షించుకోవాలని సూచించారు. మరోవైపు రూపాయి విలువ కూడా బలహీనపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి సుమారు 30 పైసలు తగ్గి 94.81 వద్దకు చేరింది. ముడి చమురు ధర బ్యారెల్‌కు 110 డాలర్ల పైన కొనసాగడం, మార్కెట్లలో ప్రతికూల పరిస్థితులు రూపాయిపై ఒత్తిడి పెంచాయి. రానున్న రోజుల్లో భౌగోళిక రాజకీయ పరిణామాలు, చమురు ధరల కదలికలు మార్కెట్‌తో పాటు రూపాయి దిశను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషించనున్నాయి.




# ఆర్థిక సంక్షోభంలో అండగా నిలిచారు:

## భారత్‌కు శ్రీలంక మంత్రి ధన్యవాదాలు

మొదటిపేజీ తరువాయి

2022లో శ్రీలంకను చుట్టుముట్టిన తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని అబేసింఘే ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో ఇంధనం, నిత్యావసరాల తీవ్ర కొరతతో పాటు ద్రవ్యోల్బణం ఆకాశాన్నంటడం, విదేశీ మారక ద్రవ్య నిల్వలు అడుగంటడంతో దేశం అల్లకల్లోల స్థితిని ఎదుర్కొందని వివరించారు. "ఆ కష్టకాలంలో మాకు తోడుగా నిలిచిన భారత ప్రభుత్వానికి, ప్రజలకు నా ధన్యవాదాలు. మీరు అందించిన ఆర్థిక సహాయం సంక్షోభం నుంచి గట్టెక్కడానికి మాకు ఎంతగానో దోహదపడింది" అని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం శ్రీలంక సంక్షోభం నుంచి పూర్తిగా కోలుకుందని, ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అబేసింఘే తెలిపారు. రుణాల పునర్‌వ్యవస్థీకరణతో పాటు భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా కీలక సంస్కరణలు ప్రవేశపెట్టామని వివరించారు. భవిష్యత్తులో రుణ చెల్లింపుల విషయంలో ఎటువంటి రిస్క్ ఉండదని ఆయన ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.ఇకపై దేశాన్ని స్థిరత్వం నుంచి వృద్ధి పథం వైపు నడిపిస్తామని, ఇందులో మౌలిక సదుపాయాల అభివృద్ధి కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి వెల్లడించారు. 1990లలో భారత్ క్రమంగా తన మార్కెట్లను తెరిచిన విధానం తమకు ఒక ఆదర్శమని అభిప్రాయపడ్డారు. పారా-టారిఫ్‌లను తొలగించడం, మరిన్ని స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడం వంటి చర్యలతో వృద్ధిని సాధిస్తామని చెప్పారు. 2019 నుంచి నిలిచిపోయిన అనేక ప్రాజెక్టులను ఇప్పుడు తిరిగి ప్రారంభిస్తున్నామని, రాబోయే 3 నుంచి 5 ఏళ్లలో పారిశ్రామిక, ఆర్థిక మార్పుల కోసం ఇతర దేశాలతో భాగస్వామ్యానికి సిద్ధంగా ఉన్నామని అబేసింఘే స్పష్టం చేశారు..

ప్రజావీక్షణం
దినపత్రిక

GENERAL NEWS

23 శుక్రవారం అక్టోబర్ 2026

3

www.prajaveekshanam.in

# జనసేన ఎంపీటీసీ అభ్యర్థిగా కంపసాటి రమేష్ నామినేషన్ దాఖలు!

## 'గాజు గ్లాస్' గెలుపే ధ్యేయంగా నామినేషన్ దాఖలు చేసిన జనసేన అభ్యర్థి కంపసాటి రమేష్

**టీ. నరసాపురం, అక్టోబర్ 22:(ప్రజా వీక్షణం)**

పోలవరం నియోజకవర్గం పరిధిలోని టీ. నరసాపురం మండలం స్థానిక పంచాయతీ పరిధిలోని బోర్రంపాలెం–మొదటి ఎంపీటీసీ స్థానానికి జనసేన పార్టీ తరపున యువ నాయకుడు కంపసాటి రమేష్ గురువారం నాడు అత్యంత ఉత్సాహంగా, ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు.నామినేషన్ పత్రాలు సమర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను గ్రామస్థాయిలో అమలు చేయడమే తన ధ్యేయమని పేర్కొన్నారు. పుట్టి పెరిగిన ఊరికి సేవ చేసే అవకాశం దక్కాలనే సదుద్దేశంతోనే తాను ఈ ఎన్నికల బరిలోకి దిగినట్లు స్పష్టం చేశారు.గ్రామంలోని ప్రతీ కుటుంబానికి అండగా నిలవడమే కాకుండా, మౌలిక వసతుల కల్పన, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల నిర్మాణం మరియు నిరుద్యోగ యువతకు భరోసా కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి పక్షపాతం లేకుండా నేరుగా అందిస్తానని హామీ ఇచ్చారు. కేవలం ఎన్నికల వేళ మాత్రమే కాకుండా, నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికై అంకితభావంతో పనిచేస్తానని పునరుద్ఘాటించారు.జనసేన పార్టీ అధిష్టానం ఆశీస్సులతో, పార్టీ కేటాయించిన 'గాజు గ్లాస్' గుర్తుతో ప్రచార రథాన్ని ముందుకు తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో పారదర్శకమైన, నిజాయితీతో కూడిన పాలనను బొర్రంపాలెం–మొదటి స్థానంలో అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు."నాపై నమ్మకంతో బొర్రంపాలెం ప్రజలు అందించే ఆశీస్సులు ఉండాలని మీ అందరి బిడ్డగా, మీ సమస్యలను నా సమస్యలుగా భావించి పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో గాజు గ్లాస్ గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు నాకు అండగా నిలవాలని" ఆయన గ్రామ ప్రజలను కోరారు. నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చిన జనసేన కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు అభ్యర్థికి ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.



# జనసేన ఎంపీటీసీ అభ్యర్థిగా పోడియం మునీంద్ర కుమార్ ఘన నామినేషన్ పర్వం!

## ఒకే లక్ష్యం.. కూటమి విజయం.. కిటకిటలాడిన నామినేషన్ కేంద్రం ప్రాంగణం!

## కూటమి ఐక్యతకు నిలువెత్తు రూపం: వెన్నంటి నిలిచిన టీడీపీ - జనసేన ఉమ్మడి అగ్రనేతలు!

## స్థానిక రాజకీయాల్లో మునుపెన్నడూ లేని విధంగా జోరుగా సాగిన నామినేషన్ మహోత్సవం!

**టి. నర్సాపురం మండలం అక్టోబర్ 22(ప్రజా వీక్షణం)**

ఆంధ్రప్రదేశ్లో స్థానిక సంస్థల ఎన్నికల సమరం మరింత వేగవంతం అవుతున్న తరుణంలో,ఏలూరు జిల్లా రాజకీయాల్లో ఒక సరికొత్త అధ్యాయం ఆవిష్కృతమైంది. ఎంపీటీసీ స్థానానికి జనసేన పార్టీ తరపున అధికారిక అభ్యర్థిగా బరిలో నిలిచిన ఏలూరు జిల్లాలోని టి. నర్సాపురం మండలం ఏపీగుంట పంచాయతీ పరిధిలో ఉన్న యువ నాయకులు పోడియం మునీంద్ర కుమార్ ఈరోజు అత్యంత భారీ జనసందోహం మధ్య తమ నామినేషన్ పత్రాలను అధికారికంగా దాఖలు చేశారు. సాధారణంగా జరిగే నామినేషన్ కార్యక్రమాల కంటే భిన్నంగా, ఇది ఒక మహా ప్రదర్శనను తలపించింది. తెలుగుదేశం పార్టీ (టీడీపీ ) మరియు జనసేన పార్టీల మధ్య ఉన్న సఖ్యతకు, క్షేత్రస్థాయిలో అడుగులు కలుపుతున్న కూటమి పటిష్టతకు ఈ కార్యక్రమం అద్దం పట్టింది. ఉదయం నుంచే నామినేషన్ కేంద్రం పరిసర ప్రాంతాలు కూటమి శ్రేణుల జయధ్వానాలతో మార్మోగాయి.ఈ ప్రతిష్టాత్మక నామినేషన్ పర్వంలో కేవలం కార్యకర్తలే కాకుండా, టీడీపీ మరియు జనసేన పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు, స్థానిక ప్రముఖులు స్వయంగా విచ్చేసి పోడియం మునీంద్ర కుమార్కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అభ్యర్థి నామినేషన్ పత్రాలపై సంతకాలు చేసే ప్రక్రియలోనూ, ర్యాలీలోనూ ఈ పెద్దలంతా వెన్నంటి ఉండి, నడిపించారు. ఈ మహోత్తర కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొని, మునీంద్ర కుమార్కు ఘనమైన ఆశీస్సులు అందించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వరరావు, సి.హెచ్. నవీన్, కాల్నిడి నారాయణ రావు, జబ్బా నాగరాజు, కాల్నిడి శ్రీనివాస్, బచ్చల వెంకటేష్, కాల్నిడి నాయుడు, కాల్నిడి సత్యనారాయణ,రాజు మరియు జల్లా శివరామకృష్ణ. ఈ ప్రముఖులందరూ ఒకే వేదికపైకి వచ్చి అభ్యర్థి విజయమే లక్ష్యంగా కలిసికట్టుగా శ్రమిస్తామని ప్రకటించడం స్థానిక శ్రేణుల్లో అపారమైన ఉత్సాహాన్ని నింపింది. జనసేనాని పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అభివృద్ధి దార్శనికతను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడమే తమ ధ్యేయమని నాయకులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పోడియం మునీంద్ర కుమార్ మాట్లాడుతూ.. "తనపై నమ్మకంతో నామినేషన్ కార్యక్రమంలో స్వయంగా పాల్గొని, సంపూర్ణ మద్దతు అందించిన టీడీపీ మరియు జనసేన పెద్దలందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించడమే నా మొదటి ప్రాధాన్యత. మీ అందరి ఆశీస్సులతో, కూటమి శ్రేణుల కృషితో ఈ ఎంపీటీసీ స్థానంలో మన జెండా ఎగరడం ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు.ఈ నామినేషన్ పర్వంతో ఆ ప్రాంతంలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయని పరిశీలకులు భావిస్తున్నారు. రెండు పార్టీల నాయకులు ఒకే తాటిపైకి వచ్చి అభ్యర్థి వెనుక నిలబడటం వల్ల ఓటర్లలో మంచి సానుకూలత ఏర్పడింది. కూటమి శ్రేణుల ఈ ఐక్యత, రాబోయే ఎన్నికల్లో పోడియం మునీంద్ర కుమార్ విజయానికి బలమైన పునాది వేస్తుందని రాజకీయ వర్గాల్లో బలంగా చర్చ జరుగుతోంది. మొత్తానికి ఈ నామినేషన్ కార్యక్రమం ఏలూరు జిల్లా రాజకీయాల్లో ఒక సరికొత్త మైలురాయిగా నిలిచింది.



# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ MPTC, ZPTC అభ్యర్థుల నామినేషన్ ల కార్యక్రమంలో పాల్గొన్న మీజ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్

## నందిగామ నియోజకవర్గంలో మెజార్టీ స్థానాల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం

## సాధిస్తారు : MLC డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్

**నందిగామ. అక్టోబర్ 22. (ప్రజా వీక్షణం )**

నందిగామ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఎన్నికల కేంద్రంలో మండలంలోని పెద్దవరం గ్రామ ఎంపీటీసీ అభ్యర్థులు గంగదాసు వెంకటేశ్వర్ రెడ్డి, గుగులోతు నరసింహా నాయక్ ల నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొన్న MLC డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్.అనంతరం విజయవాడ నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో నందిగామ నియోజకవర్గంలోని జడ్పిటిసిల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న MLC డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్.రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందాలి తప్ప... అడ్డదారిలో గెలవాలనుకోవడం బాధాకరమని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావాస్తున్నా ఒక పింఛను గాని, సెంటు స్థలంగానీ ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండానే ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని చేశామని చెబుతున్నారని... అబద్ధపు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టి మరోసారి మోసం చేసేందుకు చంద్రబాబు, లోకేష్ లు నీచ రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరిగిన మంచి. చేసినా అభివృద్ధి తో పాటు – రెండున్నరేళ్ల కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు అర్థమయ్యేలా ఓటర్లకు వివరించాలని తెలిపారు.ప్రజల మద్దతు జగనన్న కే ఉందని... నియోజకవర్గంలోని మెజార్టీ స్థానాల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేసిన మీజ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంగనూరి కొండారెడ్డి, మేరుగ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాలానగర్‌లో బేకరీ షట్టర్ తాళం పగులగొట్టి చోరీ


## -- రూ.250 విలువైన చిల్లర నాణేలు అపహరణ

## -- ఇద్దరు నిందితుల అరెస్టు.. జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలింపు

## -- బాలానగర్ సీఐ ప్రశాంత్

**బాలానగర్ : అక్టోబర్ 22 (ప్రజా వీక్షణం)**

బాలానగర్‌లోని నర్సాపూర్ ఎక్స్ రోడ్డు సమీపంలో ఉన్న శివకుమార్ బేకరీలో చోరీ ఘటన చోటుచేసుకుంది. బేకరీ షట్టర్ తాళాన్ని పగులగొట్టి నగదు డ్రాయర్‌లో ఉన్న సుమారు రూ.250 విలువైన చిల్లర నాణేలను అపహరించిన ఘటనపై బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసుకు సంబంధించి బోక్య తిరుపతి, పెంటారెడ్డిలను అదుపులోకి తీసుకుని, న్యాయస్థానంలో హాజరుపరిచిన అనంతరం జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు బాలానగర్ సీఐ ప్రశాంత్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూరారం లక్ష్మీనగర్ కాలనీకి చెందిన దాసు రవికుమార్ (56) గత 26 సంవత్సరాలుగా బాలానగర్ నర్సాపూర్ ఎక్స్ రోడ్డు సమీపంలో శివకుమార్ బేకరీని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అక్టోబర్ 21వ తేదీ తెల్లవారుజామున సుమారు 5.30 గంటల సమయంలో బేకరీ పక్కనే టీ దుకాణం నిర్వహించే మహేశ్ ఫోన్ చేసి, బేకరీ షట్టర్ తాళం పగులగొట్టి ఉన్నట్లు రవికుమార్‌కు సమాచారం అందించారు. దీంతో వెంటనే బేకరీ వద్దకు చేరుకున్న రవికుమార్ షట్టర్ తాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించారు. బేకరీలోకి వెళ్లి పరిశీలించగా ఇతర వస్తువులన్నీ యథావిధిగా ఉన్నప్పటికీ, నగదు డ్రాయర్‌లో ఉంచిన సుమారు రూ.250 విలువైన చిల్లర నాణేలు కనిపించలేదు. దీంతో చోరీ జరిగినట్లు గుర్తించిన ఆయన అదే రోజు ఉదయం సుమారు 6.30 గంటలకు బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి, ఈ ఘటనకు సంబంధించి బోక్య తిరుపతి, పెంటారెడ్డిలను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.





# ఏలూరు జిల్లాలో జెడ్పిటిసి, ఎంపిటిసి నామినేషన్లపై కలెక్టర్ కీలక ఆదేశాలు!

## చివరి రోజు రద్దీ ఉంటుంది.. భద్రత కట్టుదిట్టం చేయండి' - అధికారులకు కలెక్టర్ వెట్రిసెల్వి హెచ్చరిక

**ఏలూరు జిల్లా అక్టోబర్ 22:(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా వ్యాప్తంగా సర్వత్రా ఉత్కంఠ రేకెత్తిస్తున్న జెడ్పిటిసి, ఎంపిటిసి స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మరింత వేగవంతం అయింది. ఈ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో ఎక్కడా శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ల స్వీకరణ, పరిశీలన ప్రక్రియలపై ఆర్ఓలు, ఏఆర్ఓలు, ఇతర అధికారులతో కలెక్టర్ గురువారం సాయంత్రం టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణ అనేది అత్యంత బాధ్యతాయుతమైన ప్రక్రియ అని స్పష్టం చేశారు. నామినేషన్ పత్రాల స్వీకరణలో ఎన్నికల కమిషన్ జారీచేసిన మార్గదర్శకాలను అధికారులు తప్పనిసరిగా పాటించాలన్నారు. నామినేషన్ల స్వీకరణలో ఎవరికీ పక్షపాతం చూపకుండా 'ముందు వచ్చిన వారికి ముందు ప్రాధాన్యం' (ఫస్ట్ కమ్ – ఫస్ట్ సర్వ్) ఇవ్వాలని, నిర్దేశించిన సమయంలోగా నామినేషన్ కేంద్రానికి వచ్చిన ప్రతీ ఒక్కరి దరఖాస్తును స్వీకరించాలని ఆదేశించారు.అలాగే, నామినేషన్ పత్రంతోపాటు దాఖలు చేయవలసిన ధ్రువీకరణ పత్రాలను చెక్ లిస్ట్ ద్వారా క్షుణ్ణంగా సరిచూసుకోవాలని, ఏదైనా ధ్రువీకరణ పత్రం జతపరచకపోతే ఆ విషయాన్ని వెంటనే అభ్యర్థులకు తెలియజేయాలని సూచించారు. అక్టోబర్ 23వ తేదీ నామినేషన్ల చివరి తేదీ కావడంతో అధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో రిటర్నింగ్ అధికారులు నామినేషన్ స్వీకరణ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశం ఉన్నా, అవసరమైతే స్థానిక పోలీసు అధికారులతో చర్చించి డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల ప్రక్రియపై అధికారులు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని, ఎక్కడైనా పొరపాటు చేస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని కలెక్టర్ అధికారులను తీవ్రంగా హెచ్చరించారు.ఈ టెలికాన్ఫరెన్స్ సమీక్షా సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, అసిస్టెంట్ కలెక్టర్ సిహెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ ఎం. కృష్ణ మోహన్, ఆర్డీఓలు లక్ష్మీప్రసన్న, రమణలతో పాటు వివిధ మండలాల ఆర్ఓలు, ఏఆర్ఓలు పాల్గొన్నారు.





ప్రజావీక్షణం
దినపత్రిక

# మన గ్రామ క్రీడాకారులను ప్రోత్సహిద్దాం -- కబడ్డీ క్రీడాకారులకు అండగా నిలుద్దాం...





## తిమ్మాయిపల్లె తండా మన గ్రామానికి గర్వకారణమైన సందర్భం..

## జరుపుల పండు జరుపుల సురేష్‌ల క్రీడా ప్రతిభకు అభినందనలు..

**దేవరకద్ర అక్టోబర్ 22 ప్రజావిక్షణం**

తిమ్మాయిపల్లె తండాకు చెందిన జరుపుల అంజమ్మ (భర్త: జరుపుల నీల్యా) కుమారులైన జరుపుల పండు మరియు జరుపుల సురేష్ కబడ్డీ క్రీడలో ప్రతిభ కనబరుస్తూ ముందుకు సాగుతున్నందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాము. అని నాయకులు అన్నారు. గురువారం క్రీడలు మనకు క్రమశిక్షణ, జట్టుగా పనిచేయడం, ధైర్యం, పట్టుదల, గెలుపు కోసం పోరాడే స్ఫూర్తిని నేర్పిస్తాయి. మన గ్రామ యువ క్రీడాకారులను ఈరోజు ప్రోత్సహిస్తే, రేపు వారు గొప్ప విజయాలు సాధించే ఛాంపియన్లుగా ఎదుగుతారు అని నాయకులు అన్నారు. మన గ్రామ కాంగ్రెస్ నాయకుల గొప్ప ప్రోత్సాహక కార్యక్రమం అని వారు అన్నారు. మన గ్రామ యువ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి, వారు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలనే సంకల్పంతో మన గ్రామ కాంగ్రెస్ నాయకులు గిఫ్ట్ సహాయం అందిస్తూ, వారికి అండగా నిలిచి, ప్రోత్సాహాన్ని అందించడం ఎంతో అభినందనీయం అని వారు అన్నారు.

**గిఫ్ట్ సహాయం అందించిన గ్రామ నాయకులు ఉ వార్డు సభ్యుల వివరాలు..**

1 ఎం. లాలు నాయక్ -- మాజీ యూత్ ప్రెసిడెంట్: 5,000/- 2. జరుపుల హన్మంతు -- మాజీ సర్పంచ్: 1,000/- 3. జరుపుల రమేష్ -- గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు: 1,000/- 4. కొడావత్ కిషన్ -- గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు: 1,000/- 5. జరుపుల రాజ్‌కుమార్ -- అడ్డాకల్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు: 1,000/- 6. జరుపుల గేలు గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు: 1,000/-7. ముడావత్ తార్య -- గ్రామ వార్డు సభ్యుడు: 1,000/- 8. జరుపుల లక్ష్మణ్ -- గ్రామ వార్డు సభ్యుడు: 1,000/- 9. జరుపుల శ్రీను -- గ్రామ వార్డు సభ్యుడు: 1,000/- 10. జరుపుల రాముడు -- గ్రామ వార్డు సభ్యుడు: 1,000/- 11. జరుపుల శ్రీనివాసులు -- గ్రామ వార్డు సభ్యుడు: 500/- మొత్తం గిఫ్ట్ సహాయం: 14,500/- మన సందేశం -- ప్రతిభను గుర్తిద్దాం, యువతను ప్రోత్సహిద్దాం అని వారు అన్నారు. ఈ గిఫ్ట్ సహాయం కేవలం డబ్బు రూపంలో అందించిన సాయం మాత్రమే కాదు. ఇది మన యువతపై ఉన్న నమ్మకానికి, ప్రేమకు, ఐక్యతకు, వారి భవిష్యత్తుపై ఉన్న ఆశలకు ప్రతీక. అని వారు అన్నారు. మనమంతా కలిసికట్టుగా నిలబడి మన గ్రామంలోని ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తే, వారు మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి గొప్ప విజయాలు సాధించగలరు. అని వారు చెప్పారు. ఈ మంచి కార్యక్రమానికి సహకరించిన ప్రతి నాయకుడికి, ప్రతి వార్డు సభ్యుడికి హృదయపూర్వక ధన్యవాదాలు. మీ ప్రోత్సాహం జరుపుల పండు మరియు జరుపుల సురేష్‌లకు మరింత కష్టపడి ఆడేందుకు, ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు గొప్ప స్ఫూర్తినిస్తుంది. అని వారు అన్నారు. మన తిమ్మాయిపల్లె తండా పేరు క్రీడా రంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము అని వారు తెలిపారు. మన క్రీడాకారులకు అండగా నిలుద్దాం మన యువతను ప్రోత్సహిద్దాం మన గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్దాం అని వారు అన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ కసరత్తు

**-- శంషాబాద్‌లో నిర్వహించిన సన్నాహక సమావేశానికి హాజరైన బండి రమేష్**

**బోయిన్ పల్లి: అక్టోబర్ 22 (ప్రజా వీక్షణం)**

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ సన్నాహాలను ముమ్మరం చేస్తోంది. ఈ క్రమంలో శంషాబాద్‌లోని మల్లికా కన్వెన్షన్‌లో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల సన్నద్ధత, పార్టీ శ్రేణుల సమన్వయం, పట్టభద్రుల సమస్యలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని బండి రమేష్ పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం పెంపొందించుకుంటూ, ఎన్నికలకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధించిన అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పట్టభద్రులకు వివరించడంతో పాటు, వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకోవడంపై నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాలు, పట్టణాలు, డివిజన్ల స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని బండి రమేష్ అన్నారు. పట్టభద్ర ఓటర్లతో సంబంధాలు పెంపొందించుకుంటూ, ఎన్నికల కార్యాచరణను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణుల ఐక్యత, సమష్టి కృషితో ఎన్నికల సన్నాహాలను ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో వివిధ డివిజన్ల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇతర నాయకులు పాల్గొని ఎన్నికల సన్నద్ధతకు సంబంధించిన అంశాలపై చర్చించారు.



## బాలానగర్‌లో సుభాష్ చంద్రబోస్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుభాకాంక్షలు

### ---యువత ఐక్యత, సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలి -- ఎర్ర టింకు గౌడ్

**బోయిన్ పల్లి: అక్టోబర్ 22 (, ప్రజా వీక్షణం)**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ యువజన సంఘం, ఆధ్వర్యంలో నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా బాలానగర్ హనుమాన్ దేవాలయం నిర్వహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 120వ డివిజన్ బాలానగర్ భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) యువజన అధ్యక్షుడు ఎర్ర టింకు గౌడ్ తరపున శుభాకాంక్షలు అందజేశారు. యువత సమాజ సేవలో చురుకుగా పాల్గొంటూ, ఐక్యతతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. యువజన సంఘాల ద్వారా ప్రజలకు సేవలందిస్తూ, సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణలో ఎ. రాందాస్ గౌడ్, జి. సాయిగౌడ్, సాయి గౌడ్, ఎ. సాయిగౌడ్, బి. రోహన్ గౌడ్, జి. శివ గౌడ్, బి. బిట్టు గౌడ్, ఎ. హేమంత్ గౌడ్, రాజేష్ గౌడ్, లక్కీ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం నియోజకవర్గంలో జోరుగా కూటమి ఎన్నికల నామినేషన్ల పర్వం!

### కొయ్యలగూడెం మండల ఎంపీపీ అభ్యర్థిగా పారెపల్లి జయలక్ష్మి నామినేషన్ దాఖలు

### భారీ మెజార్టీతో కూటమి ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులను గెలిపించాలని టీడీపీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు పిలుపు

**పోలవరం, అక్టోబర్ 22:(ప్రజా వీక్షణం)**

పోలవరం నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి తారాస్థాయికి చేరింది. కూటమి పార్టీల శ్రేణులు మరియు ప్రజానీకం ఉత్సాహంగా నామినేషన్ల పర్వంలో పాల్గొంటున్నాయి. ఇందులో భాగంగా గురువారం నాడు పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రాంగణంలో అత్యంత ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. కూటమి పార్టీల అగ్రనేతలు, కార్యకర్తలు మరియు ప్రజలు సంపూర్ణంగా బలపరిచిన కొయ్యలగూడెం మండల ఎంపీపీ అభ్యర్థి, పారేపల్లి జయలక్ష్మి గురువారం రోజున బయ్యన్నగూడెం-1 ఎంపీటీసీ అభ్యర్థిగా ఎన్నికల అధికారుల ఎదుట తన నామినేషన్ పత్రాలను అధికారికంగా దాఖలు చేశారు.కొయ్యలగూడెం మండల ఎంపీపీ అభ్యర్థిగా పారెపల్లి జయలక్ష్మి పేరును పార్టీ అధిష్టానం అత్యంత ప్రతిష్టాత్మకంగా, దూరదృష్టితో నిర్ణయించడం జరిగింది. ఆమెకున్న ప్రజాబలం, పార్టీ పట్ల నిబద్ధతను గుర్తించి అధిష్టానం తీసుకున్న ఈ నిర్ణయంపై నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు కొయ్యలగూడెం మండలం నుంచి కూటమి నాయకులు, వందలాదిగా కార్యకర్తలు, అభిమానులు పార్టీ కార్యాలయానికి భారీగా తరలివచ్చారు. నామినేషన్ పత్రాలు సమర్పించిన అనంతరం జయలక్ష్మికి పార్టీ నేతలు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ.. కొయ్యలగూడెం మండలంలో



కూటమి పార్టీల సమన్వయం అద్భుతంగా ఉందని కొనియాడారు. కూటమి తరపున పోటీలో నిలిచిన ప్రతి ఒక్క ఎంపీటీసీ అభ్యర్థిని మరియు జడ్పీటీసీ అభ్యర్థిని అత్యంత భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలోకి తీసుకువెళ్తూ, ప్రతి కార్యకర్త సైనికులా పని చేసి ఘన విజయాన్ని సాధించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీలకు చెందిన పలువురు ప్రముఖ నాయకులు, స్థానిక పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## నందిగామలో జై హింద్ హాస్పిటల్ వద్ద వివాదం?

### దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఆసుపత్రి వర్గాల ఆరోపణ

**నందిగామ. అక్టోబర్ 22 (ప్రజా వీక్షణం )**

నందిగామ మండలంలోని జై హింద్ హాస్పిటల్‌కు సంబంధించి వివాదం తెరపైకి వచ్చింది. కొందరు వ్యక్తులు మద్యం మత్తులో ఆసుపత్రి వద్ద హంగామా చేశారని, అయినప్పటికీ వైద్యుడు వైద్య సేవలు అందించారని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. అనంతరం ఆసుపత్రిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని యాజమాన్యం ఆరోపించినట్లు సమాచారం. ప్రజలకు వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని ఆసుపత్రి వర్గాలు చెబుతున్నాయి.ఈ ఘటనకు సంబంధించి ఆరోపణలపై స్వతంత్ర నిర్ధారణ, సంబంధిత వ్యక్తుల వివరణ, అధికారిక సమాచారం అందుబాటులోకి రావాల్సి ఉంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల స్పందన కూడా తెలుసుకోవాల్సి ఉంది.

# పెనుగంచిప్రోలు జడ్పీటీసీ బరిలో మార్కపూడి గాంధీ

### వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

**పెనుగంచిప్రోలు, అక్టోబర్ 22 (ప్రజా వీక్షణం )**

ఎన్టీఆర్ జిల్లా.పెనుగంచిప్రోలు జడ్పీటీసీ ఎన్నికల బరిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మార్కపూడి గాంధీ నిలిచారు. ఈ క్రమంలో ఆయన ఈరోజు విజయవాడలోని జిల్లా పరిషత్ కార్యాలయానికి చేరుకుని తన నామినేషన్ పత్రాలను అధికారులకు సమర్పించారు.మార్కపూడి గాంధీ నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా పెనుగంచిప్రోలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు మద్దతుగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పరిణామంతో పెనుగంచిప్రోలు జడ్పీటీసీ స్థానంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.






ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
23 శుక్రవారం అక్టోబర్ 2026
5
www.prajaveekshanam.in

# మహిళల రక్షణకు కొండంత అండగా షీటీమ్స్










-- వేధింపులకు గురైతే మౌనం వీడాలి.. ధైర్యంగా ఫిర్యాదు చేయాలి

విద్యార్థినులు, యువతులు అప్రమత్తంగా ఉండాలి..

-- ప్రేమ పేరుతో మోసాలు, చరవాణిలో అసభ్య సందేశాల పట్ల జాగ్రత్త

-- మహిళల భద్రతకు పోలీసుల భరోసా.. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని సూచన

**హైదరాబాద్: అక్టోబర్ 22 (ప్రజా వీక్షణం)**

మహిళల భద్రత, గౌరవం, ఆత్మగౌరవ పరిరక్షణే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో షీటీమ్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయి. మహిళలు, విద్యార్థినులు, యువతులు నిత్యం ఎదుర్కొంటున్న వేధింపులను అరికట్టడం, ఆకతాయిల ఆగడాలకు కళ్లెం వేయడం, బాధితులకు అండగా నిలవడం వంటి అంశాల్లో షీటీమ్స్ సేవలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మహిళలు నిర్భయంగా విద్యను అభ్యసించేందుకు, ఉద్యోగాలు చేసేందుకు, ప్రజా ప్రదేశాల్లో స్వేచ్ఛగా సంచరించేందుకు సురక్షిత వాతావరణం కల్పించడం అత్యంత అవసరం. అయితే కొందరు వ్యక్తులు తమ ప్రవర్తనను మార్చుకోకుండా మహిళలను వివిధ రూపాల్లో వేధిస్తూ మానసిక క్షోభకు గురిచేస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇలాంటి వేధింపులను ఎదుర్కొంటున్న మహిళలు భయంతోనో, పరువు పోతుందనే ఆందోళనతోనో మౌనంగా ఉండకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు.

**-- మహిళల మౌనాన్ని బలహీనతగా భావించొద్దు**

మహిళలు ఎదుర్కొంటున్న వేధింపులు అనేక రూపాల్లో కనిపిస్తున్నాయి. బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకర వ్యాఖ్యలు చేయడం, వెంటపడటం, అనుచితంగా ప్రవర్తించడం, ఇష్టంలేని వ్యక్తులు పదేపదే పరిచయం పెంచుకునేందుకు ప్రయత్నించడం, తిరస్కరించినా వేధింపులు కొనసాగించడం వంటి చర్యలు మహిళలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కొందరు ఆకతాయిలు మహిళల మౌనాన్ని తమకు అనుకూలంగా భావించి మరింత రెచ్చిపోతున్నారు. మరికొందరు బెదిరింపులకు పాల్పడుతూ బాధితులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇలాంటి సందర్భాల్లో మహిళలు తమకు ఎదురైన అనుభవాలను దాచిపెట్టకుండా నమ్మకమైన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు లేదా సంబంధిత పోలీసు అధికారులకు తెలియజేయాలి. వేధింపులకు గురవుతున్న వారిని నిందించడం కాకుండా, వారికి ధైర్యం చెప్పి అండగా నిలవాల్సిన బాధ్యత సమాజంపై ఉంది. మహిళల సమ్మతి, వ్యక్తిగత స్వేచ్ఛ, గౌరవాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి ప్రవర్తించాలి.

**-- ప్రేమ పేరుతో మోసాలు.. పరిచయాల విషయంలో అప్రమత్తత అవసరం**

ప్రస్తుత కాలంలో స్నేహం, ప్రేమ పేరుతో పరిచయాలు పెంచుకుని అనంతరం మోసాలకు పాల్పడే వ్యక్తుల పట్ల విద్యార్థినులు, యువతులు జాగ్రత్తగా ఉండాలి. మొదట్లో మంచిగా మాట్లాడుతూ నమ్మకం సంపాదించడం, వ్యక్తిగత వివరాలు తెలుసుకోవడం, ఒంటరిగా కలవాలని ఒత్తిడి చేయడం, తమ మాట వినకపోతే బెదిరించడం వంటి ప్రవర్తనలను తేలికగా తీసుకోకూడదు.ఎదుటివారి ప్రవర్తన నచ్చకపోతే స్పష్టంగా తిరస్కరించే హక్కు ప్రతి మహిళకు ఉంది. తిరస్కరించిన తర్వాత కూడా ఎవరైనా వెంటపడినా, ఫోన్ చేసినా, బెదిరించినా లేదా ఇతరుల ద్వారా ఒత్తిడి తెచ్చినా భయపడాల్సిన అవసరం లేదు. అనుచిత ప్రవర్తనను సహించకుండా తగిన సమయంలో సహాయం కోరాలి. పరిచయమైన వ్యక్తి ఎంత సన్నిహితుడైనా, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన విషయాల్లో జాగ్రత్తలు పాటించడం అవసరం. మొబైల్లో అసభ్య సందేశాలు.. మానసిక వేధింపులకు అడ్డుకట్ట వేయాలి. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ చరవాణి, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులకు పాల్పడే ఘటనల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఏర్పడింది. కొందరు వ్యక్తులు మహిళలకు పదేపదే ఫోన్ చేయడం, అసభ్యకర సందేశాలు పంపడం, అనుచిత చిత్రాలను పంపించడం, సామాజిక మాధ్యమాల్లో అవమానకర వ్యాఖ్యలు చేయడం, వ్యక్తిగత చిత్రాలను దుర్వినియోగం చేస్తామని బెదిరించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. పాఠశాలలు, కళాశాలల్లో చదువుకునే విద్యార్థినులు, యువతులు తమ చుట్టూ జరిగే పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలి. చదువుకునే ప్రదేశాల్లో ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినా, వెంటపడినా, అసభ్యకర వ్యాఖ్యలు చేసినా లేదా వ్యక్తిగతంగా వేధించినా భయంతో మౌనంగా ఉండకూడదు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థల యాజమాన్యానికి విషయం తెలియజేయాలి. విద్యార్థినులు తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకోగలిగే వాతావరణాన్ని కుటుంబాలు, విద్యాసంస్థలు కల్పించాలి. పిల్లలు, యువతులు తమకు ఎదురైన ఇబ్బందులను వెల్లడించినప్పుడు వారిని అనుమానించడం, నిందించడం లేదా భయపెట్టడం కాకుండా వారి మాటలను శ్రద్ధగా వినాలి. సమయానికి స్పందించడం వల్ల సమస్య తీవ్రతరం కాకుండా అడ్డుకోవచ్చు.

**-- మహిళలకు భరోసానిస్తున్న షీటీమ్స్.....**

మహిళలు, యువతులు ఎదుర్కొంటున్న వేధింపులపై ఫిర్యాదులు స్వీకరించడం, బాధితులకు అవసరమైన సహాయం అందించడం, వేధింపులకు పాల్పడేవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకునేలా వ్యవహరించడం వంటి అంశాల్లో పోలీసు వ్యవస్థ కీలకమైనది. షీటీమ్స్ సేవలపై మహిళల్లో అవగాహన పెరగడం ద్వారా బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చే అవకాశం ఉంటుంది. వేధింపులు ఎదురైనప్పుడు సంఘటన జరిగిన ప్రదేశం, సమయం, సంబంధిత వ్యక్తుల వివరాలు, అందుబాటులో ఉన్న ఆధారాలను పోలీసులకు తెలియజేయడం ఉపయోగకరంగా ఉంటుంది. ఫిర్యాదు చేయడానికి భయపడాల్సిన అవసరం లేదు. తక్షణ ప్రమాదం ఎదురైతే సురక్షితమైన ప్రదేశానికి వెళ్లి పోలీసుల సహాయం పొందాలి.మహిళలు తమ భద్రత పట్ల అప్రమత్తంగా ఉండటంతో పాటు, వేధింపులు ఎదురైనప్పుడు తమ తప్పు కాని విషయానికి తాము బాధ్యులమని భావించకూడదు. తమకు ఎదురైన అన్యాయాన్ని ప్రశ్నించడం, సహాయం కోరడం, ఫిర్యాదు చేయడం వారి హక్కు. వేధింపులకు పాల్పడే వ్యక్తుల ప్రవర్తనను సమర్థించకుండా, బాధితులకు అండగా నిలిచే సామాజిక వాతావరణం ఏర్పడాలి. మహిళలారా.. వేధింపులకు భయపడకండి.. మౌనంగా బాధపడకండి.. మీకు నచ్చని ప్రవర్తనను ధైర్యంగా తిరస్కరించండి. అవసరమైనప్పుడు కుటుంబ సభ్యులు, నమ్మకమైన వ్యక్తులు, షీటీమ్స్, పోలీసుల సహాయం పొందండి. అప్రమత్తతతో పాటు చట్టంపై అవగాహన కలిగి ఉండండి. మీ భద్రత, మీ గౌరవం, మీ ఆత్మవిశ్వాసం ఎంతో విలువైనవి. మహిళలకు రక్షణ కల్పిస్తూ, వేధింపులకు తావులేని సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి.

## విద్యార్థిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే..

**దేవరకద్ర అక్టోబర్ 22 ప్రజావిక్షణం**



నియోజకవర్గంలోని కొకుంట్ల మండల పరిదిలోని పుట్టపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కురుమూర్తి కుమార్తె సరిత, ఎంబీబీఎస్ సీటు సాధించగా, ఆయన కుమారుడు బీటెక్లో 15 వేల ర్యాంకు సాధించిన సందర్భంగా గురువారం దేవరకద్ర మాజీ శాసనసభ్యు లు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఆయన సతీమ ణి ఆల మంజుల, ఆల ప్రీతి రెడ్డి, వారిని అభినందించారు.ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## దేశాభివృద్ధికి మరియు మెరుగైన సమాజ స్థాపనకు మాజీ సైనికులు కూడా రాజకీయాలలో రాణించాలి

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు**

**బాపట్ల : అక్టోబర్ 22 ( ప్రజా వీక్షణం )**




దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించటానికి, మెరుగైన సమాజాన్ని స్థాపించి స్వచ్ఛమైన పరిపాలన ప్రజలకు అందించటానికి, కలుషితమైన రాజకీయాలకు అవినీతి పరులైన రాజకీయ నాయకులకు స్వస్తి పలికి, నిస్వార్థంగా నీతి నిజాయితీలతో కూడిన పాలన అందించటానికి మాజీ సైనికులు ఐక్యంగా నడుస్తూ రాజకీయంగా అభివృద్ధి చెందాలి అని మరియు పాలనా పగ్గాలు చేపట్టాలి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ తాండ్ర సాంబశివరావు పిలుపునిచ్చారు.గతానికి భిన్నంగా, ఇప్పుడు ప్రతి మాజీ సైనికునికి మరియు ప్రతి మాజీ సైనికుని కుటుంబ సభ్యులకు అండగా నిలబడటానికి రాష్ట్ర స్థాయి లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం సిద్ధంగా ఉంటుంది అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. కుల మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా రాష్ట్రంలో రాజకీయంగా పోటీ చేస్తున్న ప్రతి మాజీ సైనికునికి మరియు మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక రాష్ట్ర కమిటి సహాయ సహకారాలు అందించి అండదండగా నిలబడుతుంది అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు.మనం కాకపోతే ఇంకెవరు.. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు అని ప్రతి ఒక్కరూ ప్రశ్నించుకోవలసిన సమయం ఆసన్నమైంది అనే నినాదాన్ని కొనసాగిస్తూ, నీతి నిజాయితీలతో కూడిన పాలన అందించటానికి దమ్ముగా ధైర్యంగా మాజీ సైనికులు ముందుకు రావాలని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పిలుపునిచ్చారు. వీలైనంత ఎక్కువ మంది మాజీ సైనికులు రాజకీయంగా ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి, రాబోయే తరానికి మాజీ సైనికుల సత్తా చాటాలి అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు నొక్కి వక్కాణించారు. రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సైనికులు కానీ లేక మాజీ సైనికుల కుటుంబ సభ్యులు కానీ ఎక్కడ పోటీ చేసినా.....ఏ పార్టీ తరపున పోటీ చేసినా విజ్ఞత కలిగిన ప్రజలు మరియు మన మాజీ సైనికులు అండగా నిలబడి మద్దతు తెలియ జేయాలి అని మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు విజ్ఞప్తి చేశారు.

## చీరాల మున్సిపల్ పరిధిలో మున్సిపల్ ఎన్నికలకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు సిద్ధంగా ఉండాలి

**పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు జాబితా పెట్టాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్**

**చీరాల : అక్టోబర్ 22 ( ప్రజా వీక్షణం )**

ఓటు హక్కు వినియోగించుకొని ఓటర్లకు పోలింగ్ కేంద్రాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు.ఈ నెల 28 న జరగనున్న చీరాల మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి గురువారం చీరాల మున్సిపాలిటీ పరిధిలోని జయంతిపేటలో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన 41,43 నంబర్ల పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు, ఓటర్లు సులభంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు,ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఆ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉన్న ఓటర్లు జాబితా ను డిస్ప్లే చేయాలన్నారు. పోలింగ్ సిబ్బందికి కల్పించే సదుపాయాలు, తాగునీరు, విద్యుత్,పారిశుద్ధ్యం,మరుగుదొడ్లు, ఓటర్ల రాకపోకలకు అనుకూలమైన మార్గాలు, దివ్యాంగ ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు.అనంతరం చీరాల మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లు, ఎన్నికల సిబ్బంది సమన్వయం, పోలింగ్ కేంద్రాల వారీగా నిర్వహణ సన్నద్ధత తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్ దానియేలు జోసఫ్ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీఓ నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ దానియేలు జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన నిలిచి ఆధిపత్య శక్తులను ఎదిరించిన వీరుడు పండుగ సాయన్న..

**తెలంగాణ రాబిన్‌హుడ్ పండుగ సాయన్నకు ఘన నివాళి..**

**పాలమూరు యూనివర్సిటీ లో పండుగ సాయన్న అధ్యయన పీఠం ఏర్పాటుకు కృషి..**

**ప్రభుత్వం వి ప్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి..**

**దేవరకద్ర,అక్టోబర్ 22 ప్రజా విక్షణం**

పండుగ సాయన్న 174వ జయంతిని పురస్కరించుకుని గురువారం నగరంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్లో ఉన్న ఆయన విగ్రహానికి ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, పూలమలవేసి ఘనంగా నివాళులర్పించారు. పేద ప్రజల హక్కుల కోసం పోరాడి, నిరంకుశ పాలనను ఎదిరించిన పండుగ సాయన్న జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. నిజాం పాలన కాలంలో తెలంగాణలో సాగిన తిరుగుబాట్లు, ప్రజా ఉద్యమాల చరిత్రలో పండుగ సాయన్నకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. ఆనాటి దొరలు, దేశ్‌ముఖ్‌లు, భూస్వాములు, అధికారుల దోపిడీకి వ్యతిరేకంగా నిలిచి పేద ప్రజలకు అండగా నిలిచిన ధీరుడు పండుగ సాయన్న అని కొనియాడారు. సంపన్న వర్గాల ఆధిపత్యాన్ని ప్రశ్నిస్తూ, పేదలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో ఆయన పోరాటం సాగించారని పేర్కొన్నారు. తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన పండుగ సాయన్న, కేవలం సంపన్నుల నుంచి సంపదను తీసుకుని పేదలకు పంచిన వ్యక్తి మాత్రమే కాదని, ఆనాటి నిరంకుశ అధికార వ్యవస్థను సవాలు చేసి, ప్రజల కోసం ప్రత్యామ్నాయ పాలనా వ్యవస్థను నెలకొల్పేందుకు ప్రయత్నించిన పోరాట యోధుడని ఆయన గుర్తుచేశారు. సామాజిక అసమానతలు, ఆధిపత్య శక్తుల దోపిడీకి వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. అప్పటి ఆధిపత్య వర్గాల కుట్రల నేపథ్యంలో ఆయన ప్రాణాలు కోల్పోయినప్పటికీ, వారి పోరాట స్ఫూర్తి ప్రజల హృదయాల్లో నిలిచిపోయిందని పేర్కొన్నారు. తరతరాలుగా జానపద కళాకారులు, ముఖ్యంగా 12 మెట్ల కిన్నెరపై వీరోచిత గాథలను ఆలపించే కళాకారులు పండుగ సాయన్న చరిత్రను ప్రజలకు చేరవేస్తున్నారని తెలిపారు. ఆయన జీవితం, పోరాటం, త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కోసం ఆయన చూపిన బాటలో నడవడమే ఆ మహనీయుడికి మనం అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం కూడా భవిష్యత్తు తరాలకు వారి జీవిత విశేషాలు అందించాలనే ఉద్దేశంతో రవీంద్ర భారతిలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాలమూరు యూనివర్సిటీ లో పండుగ సాయన్న అధ్యయన పీఠం ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. మన్యం కొండ దేవాలయం దగ్గర భారీ విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా




గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు అజ్మత్ అలి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు జ్యోతి, షబ్బీర్ అహ్మద్, ఉమర్ కొత్వాల్, రమేష్ రెడ్డి అవేజ్, రమేష్ బాబు నాయకులు రాజేందర్ రెడ్డి, గట్టు వెంకట్ రెడ్డి, నాచా శ్రీనివాస్, మైత్రి యాదయ్య, మున్నూరు రవి, నేహా శ్రీ, గుమ్మాల శ్రీనివాస్, వెంకట నర్సయ్య, వర్దరవి , ఉమ్మడి జిల్లా ముదిరాజ్ సభ కన్వీనర్ మెట్టుకాడి శ్యాం, చందు యాదవ్, అబ్దుల్ హక్, రాచాల మురళి, తుప్పలి ఆంజనేయులు, సేవదల్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



GENERAL NEWS
23 శుక్రవారం అక్టోబర్ 2026
6
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం
దినపత్రిక

## నత్తి అనేది మాటల్లో తడబాటే గాని భావాల్లో కాదు

### డాక్టర్ దాసరి చంద్రశేఖర్

పర్చూరు : అక్టోబర్ 22 ( ప్రజా వీక్షణం )

గురువారం ఉదయం బాపట్ల జిల్లా పర్చూరు మండలం ఉప్పుటూరు పంచాయతీ కార్యాలయం వద్ద "అంతర్జాతీయ నత్తి అవగాహన దినోత్సవం" సందర్భంగా ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ నత్తి అనేది భయం వల్లనో, ఆత్మవిశ్వాసం లేకపోవడం వల్లనో వచ్చే మానసిక లోపం కాదని, ఇది నాడీ మరియు జన్యుపరమైన అంశాలతో ముడిపడి ఉండే వైవిధ్యమని, నత్తి పదాలు ప్రారంభంలో, మధ్యలో లేదా చివర్లో గాని, మరి కొంతమందిలో వేగంగా మాట్లాడేటప్పుడు వస్తుందని, ప్రపంచ జనాభాలో సుమారు ఒక శాతం మంది నత్తి సమస్యతో జీవిస్తున్నారని, నత్తి అనేది ఒకరి తెలివితేటలకు ఏమాత్రం అడ్డంకి కాదని, నేటి ఆధునిక యుగంలో కూడా నత్తితో మాట్లాడే వారిని గేలి చేయడం, వింతగా చూడటం చాలా అగౌరవ కారణమని, అలాంటి వివక్ష వల్ల వారిలో ఆందోళన పెరిగి మరింత సంకోచానికి గురవుతారని, వారి మాటల్లో స్పష్టత కనబడకపోవచ్చును గాని, వారి మనోభావాల్లో కాదనీ, నత్తితో బాధపడే వారి పట్ల సానుభూతితో కాకుండా సామాజిక స్పృహతో మెలగాలని, సమానత్వం చూపించాలని, వారు తమ మాటలు పూర్తి చేసేంతవరకు వారికి సమయం ఇవ్వాలే గాని, మధ్యలో అడ్డుపడి వారి తరఫున మీరే మాటలు ఊహించి పూర్తి చేయడం వల్ల వారిలో మరింత మానసిక ఒత్తిడి పెరుగుతుందని, వారు ఎలా మాట్లాడుతున్నారు అనే దానికన్నా, వారు ఏం చెప్పాలనుకుంటున్నారన్న విషయానికే ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వడం వల్ల వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచవచ్చని, హోమియోపతిలో కూడా నత్తికి చక్కని ఔషధాలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి ఒక్కరూ నత్తితో బాధపడే పిల్లలకు పూర్తి సహకారం అందించి వారి భావప్రకటనకు స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవకురాలు కే నాగరాజా, వైద్యశాలకు వచ్చిన రోగులు పాల్గొన్నారు.




## ముదిరాజ్ ముద్దుబిడ్డ పండగ సాయన్న జయంతి వేడుకలు..

దేవరకద్ర అక్టోబర్ 22 ప్రజా వీక్షణం

పేదల పాలిట పెన్నిధిగా, అణగారిన ప్రజల ఆశాజ్యోతిగా, అన్యాయాన్ని ఎదిరించిన ధైర్యశాలిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన వీరుడు ముదిరాజ్ ముద్దుబిడ్డ అయినా పండగ సాయన్న 174వ జయంతి వేడుకలను మున్సిపాలిటీ కేంద్రంలో గురువారము ముదిరాజ్ ముద్దుబిడ్డలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ ముద్దుబిడ్డలు మాట్లాడుతూ ధనవంతుల దోపిడీకి, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా నిలిచి, పేదల పక్షాన పోరాడిన ఆయన జీవితం ధైర్యానికి, తెగువకు, సామాజిక న్యాయానికి ప్రతీక అని వారు అన్నారు.పేదల కన్నీళ్లు తుడవడమే నిజమైన సేవ అన్యాయాన్ని ఎదిరించడమే నిజమైన ధైర్యం అనే స్ఫూర్తిని ఆయన జీవితం మనకు గుర్తుచేస్తుంది, అని వారు అన్నారు.ముదిరాజ్ సమాజపు ముద్దుబిడ్డగా, తెలంగాణ చరిత్రలో తనదైన ముద్ర వేసిన పండగ సాయన్న ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని వారు అన్నారు.ఆ వీరుని పోరాట స్ఫూర్తిని స్మరించుకుందమా ని వారు అన్నారు. తదుపరి ఆసుపత్రిలో రోగులకు పండ్లపంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి రాజమూ రి శ్రీనివాసులు, నరేష్, బుచ్చన్న, చంద్రశేఖర్, ఊసన్న, రాఘవేందర్, చెన్నప్ప, గణేష్, రఘు, తదితరులు పాల్గొన్నారు.




## పెదపారుపూడి మండలంలో రెండు ఎంపీటీసీ స్థానాలకు బీజేపీ అభ్యర్థుల నామినేషన్లు

పెదపారుపూడి, అక్టోబర్ 22 (ప్రజా వీక్షణం )

పెదపారుపూడి మండలంలో జరగనున్న ఎంపీటీసీ స్థానాల ఉప ఎన్నికలకు సంబంధించి భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తరఫున అభ్యర్థులు గురువారం నామినేషన్లు దాఖలు చేసినట్లు బీజేపీ పెదపారుపూడి మండల ఇంచార్జ్ ఎర్రపోతు అర్జున్ తెలిపారు.దొండపాటి శివాజీ గురువారం మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన పెదపారుపూడి ఎంపీటీసీ స్థానానికి: బీజేపీ అభ్యర్థిగా మల్లంపల్లి మణి రూప కిషోర్ నామినేషన్ దాఖలు చేశారు.గురువిందగుంట ఎంపీటీసీ స్థానానికి: బీజేపీ అభ్యర్థిగా గుండాబత్తిన లక్ష్మి నామినేషన్ వేశారు.ఈ నామినేషన్ల కార్యక్రమంలో బీజేపీ పెదపారుపూడి మండల ఇంచార్జ్ ఎర్రపోతు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



## తిరుమలదేవిపేట టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థిగా తోట లక్ష్మీనారాయణ నామినేషన్ దాఖలు: ఉత్సాహంగా సాగిన కార్యక్రమం

ఏలూరు జిల్లా, టి. నర్సాపురం:అక్టోబర్ 22(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా టి. నర్సాపురం మండలం పరిధిలోని కీలకమైన తిరుమలదేవిపేట ఎంపీటీసీ-1 స్థానానికి తెలుగుదేశం పార్టీ (టీడీపీ) బలపరిచిన అభ్యర్థిగా తోట లక్ష్మీనారాయణ ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ శ్రేణులు, అభిమానులు, స్థానిక నాయకుల భారీ సందడి నడుమ ఆయన ఎన్నికల కార్యాలయానికి చేరుకుని నామినేషన్ పత్రాలను సమర్పించారు.తోట లక్ష్మీనారాయణ సమర్పించిన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి (ఆర్వో) గోవిందరాజు నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియ ఎలాంటి అంతరాయాలు లేకుండా, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసినట్లు అధికారులు వెల్లడించారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ అభ్యర్థికి సంఘీభావం తెలిపారు. తిరుమలదేవిపేట అభివృద్ధికి, స్థానిక ప్రజల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని టీడీపీ నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. నామినేషన్ దాఖలు కార్యక్రమం అనంతరం తోట లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రజల ఆశీస్సులతో ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.



## నవతరం పార్టీ వేటపాలెం జడ్పీటీసీ అభ్యర్థిగా దామర్ల ప్రకాష్ బాబు

### జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా బీ ఫారం అందజేత

చీరాల : అక్టోబర్ 22 ( ప్రజా వీక్షణం )

నవతరం పార్టీ బాపట్ల జిల్లా వేటపాలెం జడ్పిటిసి సభ్యునిగా పోటీ చేయుచున్న దామర్ల ప్రకాష్ బాబు గురువారం మధ్యాహ్నం నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం చేతుల మీదగా బీఫారం అందుకున్నారు. బాపట్ల జిల్లా చీరాలలో నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం దామర్ల ప్రకాష్ బాబు కి బీఫారం అందించి, అభినందించారు.తనకు పార్టీ టిక్కెట్ ఇప్పించేందుకు కృషి చేసిన బాపట్ల జిల్లా అధ్యక్షులు షేక్ కరీం కు ప్రకాష్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.




## మంగొల్లు ఎంపీటీసీ బరిలో స్వతంత్ర అభ్యర్థి అన్నేపాక హరీష్

### చదువుకున్న అభ్యర్థికి పట్టం కట్టండి.. అభివృద్ధికి బాటలు వేయండి

వత్సవాయి,అక్టోబర్ 22. (ప్రజా వీక్షణం)

ఎన్టీఆర్ జిల్లా, వత్సవాయి మండలంలోని దేచుపాలెం--మంగొల్లు ఎంపీటీసీ ప్రాదేశిక నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా అన్నేపాక హరీష్ గురువారం మధ్యాహ్నం 3 గంటలకు వత్సవాయి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేచుపాలెం, మంగొల్లు గ్రామాల ప్రజల అవసరాలను గుర్తించి, గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని తెలిపారు. చదువుకున్న స్వతంత్ర అభ్యర్థిగా ప్రజల సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు బాధ్యతగా పనిచేస్తానని పేర్కొన్నారు.రాజకీయ అధికారం సామాజిక మార్పునకు మాస్టర్ కీ" అని బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రజాసేవకు అంకితమవుతానని హరీష్ స్పష్టం చేశారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు, ప్రజలకు జీవనోపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని, ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి నిరంతరం పోరాడతానని హామీ ఇచ్చారు. దేచుపాలెం, మంగొల్లు గ్రామాల ప్రజలారా.. పార్టీలకు, ప్రలోభాలకు అతీతంగా ఆలోచించండి! చదువుకున్న, ప్రజలకు అందుబాటులో ఉండే స్వతంత్ర అభ్యర్థి అన్నేపాక హరీష్‌కు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి. మీ ఓటు.. మీ భవిష్యత్తు! మీ ఆదరణ.. గ్రామాల అభివృద్ధికి పునాది మీ ఆశీర్వాదమే నా బలం. ప్రజాసేవే నా లక్ష్యం



## కళారూపాలతో స్వచ్ఛతపై చైతన్యం...

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కౌకుంట్ల శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం..

బ్యాంకింగ్ సేవలపై ఖాతాదారులకు అవగాహన..

మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పిలుపు...

దేవరకద్ర, అక్టోబర్ 22 ప్రజా విక్షణం




కౌకుంట్ల మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కౌకుంట్ల శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమని చాటి చెప్పే లక్ష్యంతో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో కళాకారుల బృందం ప్రదర్శించిన కళారూపాల ద్వారా ప్రజలకు పరిశుభ్రత, పరిసరాల స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ప్రాంతీయ మేనేజర్ఎల్ .షీలా, నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి పద్ముఖ చారి, కౌకుంట్ల శాఖ మేనేజర్ క్రాంతికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యతనిస్తూ, శుభ్రతను తమ దైనందిన జీవితంలో ఒక అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రజల్లో పొదుపు అలవాటును పెంపొందించుకోవడం, బ్యాంకులో క్రమం తప్పకుండా పొదుపు చేయడం, తీసుకున్న రుణాలను గడువులోగా తిరిగి చెల్లించడం ద్వారా ఆర్థిక క్రమశిక్షణను పాటించాలని సూచించారు. బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించవచ్చని తెలిపారు. తదనంతరం తెలంగాణ గ్రామీణ బ్యాంకులో వ్యక్తిగత ప్రమాద బీమా పథకంలో సభ్యుడిగా చేరిన భర్తను కోల్పోయిన కుమ్మరి సుగుణమ్మకు బీమా ప్రయోజనం కింద 20 లక్షల చెక్కును ప్రాంతీయ మేనేజర్ ఎల్ షీలా, మేనేజర్ క్రాంతి కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖ సిబ్బంది, వీడ్స్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ తిరుపతమ్మ, సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.




## కంచికచర్లలో కూటమి ఎంపీటీసీ అభ్యర్థుల నామినేషన్ల సందడి

### సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లండి

కూటమి నేతలకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పిలుపు

కంచికచర్ల. అక్టోబర్ 22 (ప్రజా వీక్షణం )

కంచికచర్ల మండలంలో కూటమి ఎంపీటీసీ అభ్యర్థుల నామినేషన్ల కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. కంచికచర్ల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, మ్మెల్యే తంగిరాల సౌమ్య మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు,కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూటమి అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య , రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గ్రామంలోని ప్రజలకు వివరించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను, గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ప్రజలతో మమేకమై పనిచేయాలి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారి అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించాలని సౌమ్య గారు సూచించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ అభ్యర్థులకు అండగా నిలవాలని, ఎన్నికల ప్రక్రియలో ప్రజలతో మమేకమై ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అభ్యర్థులకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుభాకాంక్షలు కంచికచర్ల మండలంలో కూటమి అభ్యర్థులందరికీ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే తంగిరాల.సౌమ్య , ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటూ ప్రజల మద్దతు పొందేందుకు కృషి చేయాలని సూచించారు. నామినేషన్ల కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నేతలు, అభ్యర్థులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం కంచికచర్ల మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల సందడికి వేదికగా నిలిచింది.



ప్రజావీక్షణం
దినపత్రిక

GENERAL NEWS

23 శుక్రవారం అక్టోబర్ 2026 | 7 | www.prajaveekshanam.in

## స్థానిక సంస్థల ఎన్నికలు 2026 బి చందర్లపాడు మండలం. కాండ్రపాడు ఎం.పి.టి.సి స్థానానికి మొదటి నామినేషన్ దాఖలు

చందర్లపాడు అక్టోబర్ 22 (ప్రజా వీక్షణం )

చందర్లపాడు మండలం, కాండ్రపాడు ఎం.పి.టి.సి స్థానానికి యువమోర్చా జిల్లా అధ్యక్షుడు గొటిక శివకృష్ణరెడ్డి ఈరోజు రిటర్నింగ్ అధికారి వద్ద తన నామినేష న్‌ను దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ప్రమో ద్, జ్యోతిర్మయి, చిట్టి బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసం సాయి, యువ మోర్చా మండల అధ్యక్షుడు బాలాజీ లతో పాటు, బీజేపీ నాయకులు, పార్టీ కార్యకర్త లు మరియు మద్దతుదారులు వేణుగోపా లరెడ్డి, ఈశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నా రు.ఈ సందర్భంగా శివకృష్ణరెడ్డి మాట్లా డుతూ ప్రజా సేవలో కలిసి మందుకు సాగుతానని, కాండ్రపాడు అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.



## కుక్కునూరు మండలంలో వైస్సార్సీపీ జోరు

### - 10 స్థానాల్లో గెలుపే టార్గెట్

కుక్కునూరు అక్టోబర్ 22(ప్రజా వీక్షణం)

కుక్కునూరు మండలంలో ఎంపీటీసీ ఎన్నికల్లో వైస్సార్సీపీ పూర్తి జోరు చూపిస్తోంది. మండలంలోని మొత్తం 10 ఎంపీటీసీ స్థానాలతో పాటు ఒక జడ్పీటీసీ స్థానాన్ని కూడా కైవసం చేసుకునే లక్ష్యంతో పార్టీ దూసుకుపోతోంది.మండల కన్వీనర్ తాండ్ర రాజేష్ నేతృత్వంలో గ్రామ కమిటీలు, కార్యకర్తలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. 10కి 10 స్థానాలు గెలవాలనే లక్ష్యంతో ప్రతి గ్రామంలో కష్టపడి పని చేయాలని కార్యకర్తలకు ఆయన సూచించారు.ఇందులో భాగంగా కుక్కునూరు ఎంపీటీసీ -1 స్థానానికి వైస్సార్సీపీ తరపున వినోద్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తామని తాండ్ర రాజేష్ తెలిపారు. ప్రజలు వైస్సార్సీపీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు.



## దసర పండుగ సందర్భంగా చంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు

పటాన్ చేరు : అక్టోబర్ 22 (ప్రజా వీక్షణం)

బొల్లారం డివిజన్ 272 చెందిన మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు దసరా పండుగను పురస్కరించుకొని గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చంద్రారెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి, ప్రమీల దంపతులను ఘనంగా సన్మానించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని చంద్రారెడ్డి ఆకాంక్షించారు. మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ప్రవీణ్ రెడ్డి, ప్రత్యూష దంపతులతో పాటు దీనానాద్, అబ్దుల్ బషీర్, దుర్గవతి దేవి, పరంశీల దేవి, ప్రమీల, అనిత, ఆశాదేవి తదితరులు పాల్గొన్నారు.



# ఏలూరు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం!

### పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు -- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్

ఏలూరు అక్టోబర్ 22(ప్రజా వీక్షణం):

ఏలూరు జిల్లాలో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అత్యంత ప్రశాంతంగా, పారదర్శక వాతావరణంలో ప్రారంభమై ంది. ఎన్నికల కోడ్ నిబంధనలు కచ్చితంగా అమల య్యేలా చూడటంతో పాటు, ప్రజలు మరియు అభ్యర్థు లు స్వేచ్ఛగా తమ నామినేషన్లను దాఖలు చేసేందుకు వీలుగా జిల్లా పోలీసు శాఖ సర్వసన్నద్ధమైంది. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని నామినేషన్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన, పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు పోలీసు వర్గాలు వెల్లడించా యి.నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద చేపట్టిన భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ స్వయంగా పరిశీలించారు. వివిధ ప్రాంతా ల్లోని కేంద్రాలను సందర్శించి అక్కడ అమలు చేస్తున్న భద్రతా చర్యలను, పోలీసుల విధులను ఆయన పరిశీలి ంచారు. ఎన్నికల నిబంధనలు, మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ విధిగా పాటించేలా చూడాలని, ఎలాంటి ఘర్షణలకు లేదా వివాదాలకు అవకాశం ఇవ్వకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు ఎదురైనా తక్షణమే స్పందించేందుకు పోలీసు బలగాలు సిద్ధంగా ఉండాలని ఎస్పీ స్పష్టం చేశారు. నామినేషన్ల కేంద్రాల వద్ద ప్రజలు, అభ్యర్థులు సంయమనం పాటించి, పోలీసులకు పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు పోలీసు శాఖ పక్కా ప్రణాళికతో ముందస్తు చర్యలు చేపట్టింది. సమస్యాత్మక మరియు సున్నిత ప్రాంతాల్లో అదనపు బలగాలతో కూడిన ప్రత్యేక నిఘా, గస్తీని ఏర్పాటు చేశారు. అలాగే నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి తోపులాటలు, అల్లర్లు జరగకుండా బ్యారికేడ్లు ఏర్పాటుతో పాటు పటిష్టమైన క్రమశిక్షణను అమలు చేస్తున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు, మొబైల్



పార్టీల నిరంతర పెట్రోలింగ్ నిర్వహించడం ద్వారా ఎప్పటికప్పుడు శాంతిభద్రతల పరిస్థితిని పోలీసు యంత్రాంగం సమీక్షిస్తోంది. అలాగే ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఏ విధమైన అత్యవసర సహాయం కావాలన్నా, లేదా శాంతిభద్రతలకు సంబంధించి ఎలాంటి సమాచారం అందించాలన్నా ప్రజలు వెంటనే డయల్ 112 లేదా ఏలూరు పోలీస్ వాట్సాప్ నంబర్ 9550351100ను సంప్రదించాలని పోలీసులు కోరారు.

# ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌ను కలిసిన మాగంటి బాబు, చింతమనేని నవ్యశ్రీ దంపతులు



### జడ్పీ పీఠం కోసం ఆశావహులుగా మాగంటి పద్మవల్లి మరియు చింతమనేని నవ్యశ్రీ

### పార్టీ అధిష్టానం నిర్ణయమే అంతిమం: స్పష్టం చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ఏలూరు, అక్టోబర్ 22 (ప్రజా వీక్షణం):

ఏలూరు జిల్లా రాజకీయాల్లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ఊపందుకుంటున్న తరుణంలో... అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే జడ్పీ చైర్ పర్సన్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రముఖ కుటుంబాల వారసులు, నేతలు ఇప్పటి నుంచే తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లా రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషించాలని భావిస్తున్న ఇద్దరు కీలక నేతలు ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్‌ను కలిసి తమ అభ్యర్థిత్వాలపై మద్దతు కోరడం స్థానిక రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.గురువారం ఉదయం 10 గంటల సమయంలో మాజీ ఎంపీ మాగంటి బాబు దంపతులు ఏలూరులోని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నివాసానికి చేరుకున్నారు. ఎంపీని ఆప్యాయంగా కలిసి కాసేపు పలు రాజకీయ విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా మాగంటి బాబు మాట్లాడుతూ... అనేక దశాబ్దాలుగా తమ కుటుంబం పార్టీకి, ఉమ్మడి జిల్లా ప్రజలకు అంకితభావంతో సేవలు అందిస్తోందని, ఈ సుదీర్ఘ రాజకీయ ప్రయాణాన్ని మరియు సేవలను పార్టీ అధిష్టానం గుర్తించాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీ చైర్ పర్సన్ అభ్యర్థిగా తన సతీమణి మాగంటి పద్మవల్లిని బరిలోకి దించాలని భావిస్తున్నామని, ఆమె అభ్యర్థిత్వానికి సంపూర్ణ మద్దతు



తెలిపి, అధిష్టానం వద్ద సిఫారసు చేయాలని ఎంపీని కోరారు.ఆ ఉత్కంఠ వీడకముందే... ఉదయం 11 గంటల సమయంలో జిల్లాలో బలమైన నేతగా గుర్తింపు పొందిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కుమార్తె చింతమనేని నవ్యశ్రీ, తన భర్త పృథ్వీ కృష్ణతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్రంలో యువత క్రియాశీల రాజకీయాల్లోకి రావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఇస్తున్న పిలుపు మేరకు తాను రాజకీయ రంగప్రవేశం చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల సమరంలో జడ్పీ చైర్ పర్సన్ స్థానానికి పోటీ చేయాలనే గట్టి పట్టుదలతో ఉన్నామని, తనకు ఈ అవకాశం దక్కేలా పార్టీ పెద్దల వద్ద మద్దతు తెలపాలని ఎంపీని విజ్ఞప్తి చేశారు.ఇద్దరు ప్రముఖ నేతల కుటుంబాల నుంచి జడ్పీ చైర్ పర్సన్ పదవిని ఆశిస్తూ విజ్ఞప్తులు రావడంపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సానుకూలంగా స్పందించారు. అందరి అభిప్రాయాలను శ్రద్ధగా విన్న ఆయన, పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. “పార్టీ కోసం కష్టపడిన సీనియర్ల కుటుంబాల నుంచి, అలాగే యువ నాయకత్వాన్ని ప్రోత్సహించేలా ఉత్సాహవంతులు ముందుకు రావడం చాలా సంతోషకరమైన విషయం. మీరు చెప్పిన విజ్ఞప్తులను, ఆశావహుల ఆకాంక్షలను పూర్తి వివరాలతో పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళతాను. అయితే, పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా, ఎవరి పేరును ఖరారు చేసినా... మనమందరం ఒకే కుటుంబంలా కలిసికట్టుగా, పార్టీ విజయం కోసం సైనికుల్లా పనిచేయడమే మన ప్రథమ కర్తవ్యం” అని ఇరువర్గాలకు ఆయన స్పష్టం చేశారు.ఏలూరు జిల్లా పీఠాన్ని దక్కించుకునేందుకు ఈ స్థాయిలో పోటీ నెలకొనడం, నేతలు ఎవరి ప్రయత్నాలు వారు ముమ్మరం చేయడంతో... తెలుగుదేశం పార్టీలో ఈ జడ్పీ చైర్ పర్సన్ సీటు హాట్ టాపిక్‌గా మారింది. చివరకు అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతుందనేది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ రేపుతోంది.

## ఏలూరులో మానవత్వం చాటుకున్న 'శక్తి' టీమ్!

### ఆపదలో ఉన్న నిండు గర్భిణీకి ఆసరా.. రక్షణ, వైద్యం, పునరావాసానికి చర్యలు

### లిస్థానిక ప్రజల నుంచి పోలీసులకు నీరాజనాలు .. ప్రశంసల జల్లు

ఏలూరు జిల్లా అక్టోబర్ 22(ప్రజా వీక్షణం)

ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవకు నిదర్శనం. ఈ మాటను ఆచరణలో చూపించింది ఏలూరు జిల్లా పోలీస్‌శాఖకు చెందిన 'శక్తి' టీమ్. నిస్సహాయ స్థితిలో ఉన్న ఓ నిండు గర్భిణీని గుర్తించి, ఆమెకు రక్షణ కల్పించడంతో పాటు వైద్య సహాయం, పోషకాహారం, పునరావాసం అందించేందుకు చర్యలు చేపట్టి మానవత్వాన్ని చాటుకుంది. శక్తి టీమ్ చూపిన చొరవ, సేవాభావంపై స్థానిక ప్రజలు అభినందనలు తెలియజేశారు.



ఎస్పీ ఆదేశాలతో వెంటనే స్పందన

ఏలూరులోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో, రామకోటి సెంటర్ ఎదురుగా ఓ నిండు గర్భిణీ మహిళ ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నట్లు పోలీసు అధికారులకు సమాచారం అందింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్, వెంటనే స్పందించి, ఆమెకు అవసరమైన రక్షణ, వైద్య సహాయం అందించాలని 'శక్తి' టీమ్‌ను ఆదేశించారు. ఎస్పీ ఆదేశాలతో శక్తి టీమ్ సభ్యులు తక్షణమే అక్కడికి చేరుకుని, మహిళ పరిస్థితిని అర్థం చేసుకున్నారు. ఆమె భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రత్యేక శ్రద్ధతో సురక్షితంగా అక్కడి నుంచి తరలించి, అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు చేపట్టారు.అలాగే మహిళ తన వ్యక్తిగత వివరాలను తెలియజేయలేని పరిస్థితిలో ఉండటంతో, తొలుత ఆమెను ఏలూరులోని వన్‌స్టాప్ సెంటర్‌కు తరలించారు. అక్కడ ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు, ఆమె ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక పోషకాహారం అందించే ఏర్పాట్లు అధికారుల పర్యవేక్షణలో చేపట్టారు. నిండు గర్భిణీకి మరింత భద్రత, సంరక్షణ అవసరమని గుర్తించిన అధికారులు, ఆమెకు దీర్ఘకాలిక వసతి, రక్షణ, పునరావాసం కల్పించేందుకు హనుమాన్ జంక్షన్‌లోని ప్రత్యేక స్వచ్ఛంద సంస్థ నిర్వహించే హోమ్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. మరోవైపు, ఆమె వివరాలు, కుటుంబ నేపథ్యాన్ని గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.నిస్సహాయ స్థితిలో ఉన్న మహిళకు అండగా నిలిచి, ఆమె భద్రత, ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని స్పందించిన శక్తి టీమ్ చర్యలు స్థానికుల ప్రశంసలు అందుకున్నాయి. పోలీసులంటే కేవలం శాంతిభద్రతల పరిరక్షకులే కాకుండా, ఆపదలో ఉన్నవారికి భరోసానిచ్చే మానవతా సేవకులని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది. ముఖ్యంగా, ఎలాంటి వివరాలు తెలియని పరిస్థితుల్లోనూ మహిళను నిర్లక్ష్యం చేయకుండా, ఆమెకు రక్షణ కల్పించి, వైద్య సహాయం నుంచి పునరావాసం వరకు అవసరమైన చర్యలు చేపట్టడం అభినందనీయమని ప్రజలు పేర్కొంటూ శక్తి టీమ్‌కు అభివందనం తెలిపారు. ఆపదలో ఉన్న మహిళలకు అండగా నిలవడం, వారి భద్రతకు భరోసా కల్పించడం, గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన సహాయం అందించడం---ఇదే శక్తి టీమ్ సేవా స్ఫూర్తి. ఏలూరు జిల్లా పోలీస్‌శాఖ చేపట్టిన ఈ మానవతా చర్య ప్రజల్లో పోలీసుల పట్ల మరింత నమ్మకాన్ని పెంచేలా నిలిచింది.

GENERAL NEWS
23 శుక్రవారం అక్టోబర్ 2026
8
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం
దినపత్రిక

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే ధ్యేయం: ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

--- జీలుగుమిల్లిలో ఘనంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల ప్రకటన

--- జనసేనకు 5, టీడీపీకి 3, బీజేపీకి 1 చొప్పున ఎంపీటీసీ స్థానాల కేటాయింపు

--- నేడు శుక్రవారం ఉత్సాహంగా నామినేషన్లు దాఖలు చేయనున్న కూటమి అభ్యర్థులు

**జీలుగుమిల్లి, అక్టోబర్ 22 (ప్రజా వీక్షణం):**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సుపరిపాలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అభ్యర్థులను ఘనవిజయ తీరాలకు చేరుస్తాయని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ధీమా వ్యక్తం చేశారు. ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని బర్రింకల పాడులో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక విలేకరుల సమావేశంలో ఆయన స్థానిక సంస్థల అభ్యర్థుల జాబితాను అధికారికంగా ప్రకటించా రు.జనసేన జిల్లా నాయకులు గడ్డమణుగు రవికుమార్, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.కూటమి నాయకులతో కూలంకషంగా చర్చించిన అనంతరం, పార్టీల మధ్య సయోధ్య కుదుర్చుకుని ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను కేటాయించినట్లు ఎమ్మెల్యే బాలరాజు వెల్లడించారు.జడ్పీటీసీ అభ్యర్థిగా: కుంజా నాగమణి అలాగే జీలుగుమిల్లి ఎంపీటీసీ అభ్యర్థిగా (ఎంపీపీ స్థానానికి): కారం సుజాత అలాగే జీలుగుమిల్లి మండల పరిధిలోని మొత్తం 9 ఎంపీటీసీ స్థానాలను మిత్రపక్షాల మధ్య సామరస్యపూర్వకంగా పంచుకున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా జనసేన పార్టీకి 5 స్థానాలు, తెలుగుదేశం పార్టీకి 3 స్థానాలు, బీజేపీకి 1 స్థానం కేటాయించినట్లు స్పష్టం చేశారు. ఎంపిక చేసిన అభ్యర్థులందరూ శుక్రవారం ఉత్సాహంగా, భారీ జనసందోహం మధ్య తమ నామినేషన్లను దాఖలు చేయనున్నట్లు ఎమ్మెల్యే బాలరాజు తెలిపారు. నామినేషన్ల ప్రక్రియను విజయవంతం చేయడానికి కూటమి నాయకులందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బాలరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ... కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వంగా రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాయని కొనియాడారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, సంక్షేమ ఫలాలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, ప్రజల ఆశీస్సులతోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి జెండా ఎగరడం తథ్యమని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త సైనికులా పని చేసి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కూటమి నాయకులు బండారు అనిల్, గుడెల్లి లక్ష్మీనారాయణ, నాలి శ్రీనివాస్, పానుగంటి శ్రీనివాస్, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు మరియు అభ్యర్థులు పాల్గొన్నారు.

## దసరా పండుగ సందర్భంగా శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి తో కలిసి మాజీ మంత్రి హరీష్ రావు ని కలిసిన మాద్రి పృథ్వీరాజ్

**పటాన్ చేరు: అక్టోబర్ 22(ప్రజా వీక్షణం)**

విజయదశమి దసరా పండుగను పురస్కరించుకుని తెలంగాణ మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి మాద్రి పృథ్వీరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే దసరా పండుగ సందర్భంగా పెద్దలను కలిసి వారి ఆశీస్సులు తీసుకోవడం మన సంప్రదాయంలో ఒక గొప్ప ఆచారం. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. పెద్దల ఆశీస్సులు, ఆప్యాయతలు, సంప్రదాయాల పరిరక్షణతో పండుగల స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే సందేశంతో ఈ దసరా వేడుకలను ఆనందంగా జరుపుకోవడం జరిగింది అని పృథ్వీరాజ్ అన్నారు.



## గ్రామీణాభివృద్ధే ధ్యేయంగా కుక్కునూరు జడ్పీటీసీ బరిలో కూటమి అభ్యర్థిలిగా బొంతు కోమలాదేవి నామినేషన్ దాఖలు

**కుక్కునూరు, అక్టోబర్ 22 (ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా కుక్కునూరు మండల జడ్పీటీసీ అభ్యర్థుల నామినేషన్ల పర్వంలో బీజేపీ, జనసేన పార్టీల సంపూర్ణ మద్దతుతో తెలుగుదేశం పార్టీ అధికారిక అభ్యర్థిగా బరిలో నిలిచిన ప్రముఖ నాయకురాలు బొంతు కోమలాదేవి,గురువారం నాడు ఏలూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో అత్యంత ఘనంగా తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతును తెలియజేశారు.తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల అజేయ కూటమి ఐక్యతతో స్థానిక సంస్థల ఎన్నికల్లో దూసుకుపోతోంది. రాష్ట్రంలోనూ, స్థానికంగానూ ప్రజా సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, రైతుల సమస్యల సత్వర పరిష్కారం, మరియు మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ కూటమి ప్రజల దిశగా అడుగులు వేస్తోంది.అలాగే కుక్కునూరు మండలంలోని ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలను అందించడం, గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే ఏకైక లక్ష్యంగా బొంతు కోమలాదేవి ఎన్నికల బరిలో నిలిచారు. క్షేత్రస్థాయిలో కూటమి నాయకులు, కార్యకర్తల మధ్య అద్భుతమైన సమన్వయం కనిపిస్తోందని, ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందనతో భారీ విజయం సాధిస్తామనే ధీమాను పార్టీ శ్రేణులు వ్యక్తం చేస్తున్నాయి. కుక్కునూరు మండల సర్వముఖాభివృద్ధికి కృషి చేయనున్న కూటమి అభ్యర్థి బొంతు కోమలాదేవికి ప్రజలందరూ పెద్ద ఎత్తున మద్దతు తెలపాలని కోరుతూ, పార్టీ శ్రేణులు ఇప్పటికే పకడ్బందీ ఎన్నికల కార్యాచరణతో ప్రచార రంగంలోకి దూసుకుపోతున్నాయి.

## కుక్కునూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ నామినేషన్ల జోరు!

- కుక్కునూరులో ఉత్సాహంగా సాగిన నామినేషన్ల ప్రక్రియ

- ప్రజా సమస్యల పరిష్కారమే మాధ్యమంగా ముందుకు:

**కుక్కునూరు, అక్టోబర్ 22 (ప్రజా వీక్షణం):**

ఏలూరు జిల్లా కుక్కునూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీటీసీ మరియు జడ్పీటీసీ అభ్యర్థుల నామినేషన్ల పర్వం ఊపందుకుంది. ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బొర్రా రవిచంద్ర, జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు, ఏఐసీసీ నాయకులు గౌతు సత్యనారాయణ బాబు, పోలవరం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ బండి విజయ భాస్కర్ ల దిశానిర్దేశం మరియు ఆదేశాల మేరకు మండలంలోని అభ్యర్థులను అధికారికంగా ఖరారు చేశారు.ఈ నేపథ్యంలో కుక్కునూరు మండల అధ్యక్షులు గజ్జి రాజు ఆధ్వర్యంలో కుక్కునూరు 2వ వార్డు (రెండో ఎంపీటీసీ ) అభ్యర్థి అత్యంత ఉత్సాహంగా తమ నామినేషన్‌ను దాఖలు చేశారు. మిగిలిన ఎంపీటీసీ మరియు జడ్పీటీసీ స్థానాల అభ్యర్థులు కూడా నేడు నామినేషన్లు వేయనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.నామినేషన్ల కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల నాయకులు, మహిళా కార్యకర్తలు, సీనియర్ నేతలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థులకు ఘనంగా మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రూరు మండల నాయకులు మాట్లాడుతూ.. స్థానిక ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా, మండల సర్వముఖాభివృద్ధే ధ్యేయంగా తాము పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజల పక్షాన నిలబడి ప్రజా సంక్షేమ పథకాలను, గొంతును గట్టిగా వినిపిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.



## గండేపల్లి MPTC కూటమి అభ్యర్థిగా బొక్కా సురేష్ నామినేషన్ - పసుపు జెండాలతో నిండిపోయిన గండేపల్లి

**కంచికచర్ల అక్టోబర్22. (ప్రజా వీక్షణం )**

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం గండేపల్లి గ్రామం నుంచి కూటమి ప్రభుత్వం బలపరిచిన MPTC అభ్యర్థిగా బొక్కా సురేష్ ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు.ఉదయం గండేపల్లి గ్రామం నుంచి సుమారు 500 మందితో భారీ ర్యాలీగా బయలుదేరారు. ఆటోల ర్యాలీ, బైకుల ర్యాలీ, కార్లతో కంచికచర్ల వరకు సాగిన ర్యాలీ ఆకట్టుకుంది. గండేపల్లి గ్రామమంతా పసుపుమయంగా మారిపోయింది. టీడీపీ జెండాలు, పసుపు కండువాలతో కార్యకర్తలు జై తెలుగుదేశం నినాదాలతో హోరెత్తించారు.అనంతరం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో. గండేపల్లి సొసైటీ అధ్యక్షుడు మందడపు రామకృష్ణ, తెలుగుదేశం ప్రధాన కార్యకర్త బొక్కా జగన్, తెలుగుదేశం కుటుంబ సభ్యులు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం బొక్కా సురేష్ మాట్లాడుతూ.. తనకు అవకాశం కల్పించిన నందిగామ నియోజకవర్గ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య , కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు , పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు ఆశీర్వదిస్తున్నారని, గండేపల్లి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయం ఖాయమని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేశారు.

## పోగొట్టుకున్న బంగారు గొలుసు బాధితుడికి అప్పగించిన బొల్లారం పోలీసులు

**పటాన్ చేరు : అక్టోబర్ 22 (ప్రజా వీక్షణం)**

బొల్లారం డివిజన్ 272 వైయస్సార్ కాలనీలో దుర్గామాత నిమజ్జన శోభాయాత్రలో పోగొట్టుకున్న తులం బంగారు గొలుసును పోలీసులు గుర్తించి బాధితుడికి అప్పగించారు. ఈ నెల 20న శోభాయాత్ర సందర్భంగా గొలుసు పోగొట్టుకున్న యువకుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా, సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా విచారణ చేపట్టి గొలుసును గుర్తించారు. గురువారం ఎస్‌హెచ్‌ఓ సుధీర్ కుమార్ బాధితుడికి గొలుసును అప్పగించారు. పోగొట్టుకున్న బంగారు గొలుసును తిరిగి అందించిన పోలీసులకు బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు.




## గ్రామ అభివృద్ధికి నా సర్వసభ్యుల కృషి: మాజీ వార్డ్ మెంబర్ పూలపల్లి రవికుమార్

**కొయ్యలగూడెం అక్టోబర్ 22(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లాలోని కొయ్యలగూడెం మండలంలో స్థానిక ఎన్నికల సందర్భంగా గ్రామ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకువెళ్లే లక్ష్యంతో మాజీ వార్డ్ మెంబర్ పూలపల్లి రవికుమార్ రెండవ సెగ్మెంట్ ఎంపీటీసీ అభ్యర్థిగా గురువారం నామినేషన్ దాఖలు చేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎన్నికల అధికారి ఐ. సాయి రమేష్‌కు ఆయన తన నామినేషన్ పత్రాలను అధికారికంగా అందజేశారు. నామినేషన్ దాఖలుకు ముందు ఎంపీడీవో కిరణ్ కుమార్ మరియు తహశీల్దార్ నాగరాజు రవికుమార్ సమర్పించిన పత్రాలను పరిశీలించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రవికుమార్ మీడియాతో మాట్లాడుతూ... పరింపూడి గ్రామపంచాయతీ 10వ వార్డు సభ్యుడిగా ఐదు సంవత్సరాల పాటు విజయవంతంగా బాధ్యతలు నిర్వర్తించినట్లు గుర్తుచేశారు. ఆ సమయంలో ప్రజల సమస్యలపై తనకు పూర్తి స్థాయి అవగాహన ఏర్పడిందని, వార్డు అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలను చేపట్టి తనవంతు కృషి చేశానని తెలిపారు. అదే అనుభవంతో ఇప్పుడు కొయ్యలగూడెం రెండవ సెగ్మెంట్ నుండి ఎంపీటీసీగా బరిలోకి దిగుతున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామ ప్రజలందరూ తమ అమూల్యమైన సహకారాలు అందించి, తనను ఎంపీటీసీ సభ్యుడిగా గెలిపించాలని కోరారు. గెలుపొందిన తర్వాత గ్రామాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేయడానికి నిరంతరం శ్రమిస్తానని రవికుమార్ ధీమా వ్యక్తం చేశారు.



## బాపట్ల నియోజకవర్గం 121 ఎంపీటీసీ నామినేషన్లు దాఖలు

**బాపట్ల : అక్టోబర్ 22 ( ప్రజా వీక్షణం )**

గురువారం బాపట్ల మండలంలో 40 ఎంపీటీసీ నామినేషన్లు దాఖలు కాగా
15 వైసిపి,
టీడీపీ 24,
1 ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.
కర్లపాలెం మండలంలో 41 ఎంపీటీసీ నామినేషన్లు దాఖలు కాగా
టీడీపీ 16
వైసీపీ 24
జనసేన 1 నామినేషన్లు దాఖలు పల్చడం జరిగింది.
పిట్టల వాని పాలెం మండలంలో 40 ఎంపీటీసీ నామినేషన్లు దాఖలు కాగా
వైసీపీ 20
టీడీపీ 18
ఇండిపెండెంట్ 2 నామినేషన్లు దాఖలు పరచటం జరిగింది. బుధ,గురువారం తో కలిపి మొత్తం 56 నామినేషన్లు దాఖలు అయ్యాయి





Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

ప్రజావీక్షణం
దినపత్రిక

GENERAL NEWS

23 శుక్రవారం అక్టోబర్ 2026

www.prajaveekshanam.in

# ఘనంగా తెలంగాణ రాబిన్ హుడ్ సాయన్న జయంతి వేడుకలు.

**జయశంకర్ భూపాలపల్లి(ప్రజావీక్షణం), అక్టోబర్ 22:**

తెలంగాణ రాబిన్‌హుడ్‌గా ప్రసిద్ధి చెందిన పండుగ సాయన్న జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు.గురువారం జిల్లా బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పండుగ సాయన్న బడుగు, బలహీన వర్గాలపై జరుగుతున్న దోపిడీని, భూస్వాముల పెత్తనాన్ని ఎదిరిస్తూ పేద ప్రజల పక్షాన నిలిచిన పోరాట యోధుడని కొనియాడారు. సమాజంలో నెలకొన్న అన్యాయాలు, అసమానతలను ప్రశ్నిస్తూ పేదల ఆకలి తీర్చడం, నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం ద్వారా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.మహబూబ్‌నగర్ సమీపంలోని నవాబుపేట మండలం మెరుగోనిపల్లెకు చెందిన పండుగ సాయన్న తన జీవితంలో ఎన్నో కష్టాలు, అన్యాయాలను ఎదుర్కొని ప్రజల హక్కుల కోసం పోరాటం సాగించారని తెలిపారు. సంపన్నుల దోపిడీకి వ్యతిరేకంగా నిలిచి, పేదలకు ధాన్యం పంపిణీ చేయడంతో పాటు నిరుపేదల వివాహాలకు సహాయం చేస్తూ ప్రజా సంక్షేమానికి కృషి చేశారని వివరించారు.ప్రజల్లో ఆయనకు పెరుగుతున్న ఆదరణను సహించలేని ఆధిపత్య శక్తులు కుట్రలు పన్ని ఆయనను హతమార్చినప్పటికీ, ఆయన పోరాట స్ఫూర్తి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. పండుగ సాయన్న వీరగాథను జానపద కళాకారులు తమ కళారూపాల ద్వారా నేటికీ ప్రజలకు చేరవేస్తుండటం విశేషమని పేర్కొన్నారు.పండుగ సాయన్న ఆశయాలు, పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని, సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, పేదల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి చిర్రా రఘు,జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల సుభాష్ జిల్లా మత్స్య శాఖ అధ్యక్షుడు జోరుక సదయ్య, శ్రీనివాస్ సుధాకర్, రవీందర్, గోపాల్,శ్రీధర్, మల్లయ్య, మద్దెల విజయ,బీమానాథుని సత్యనారాయణ,జిల్లాలోని వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వ్యాన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

## - అధ్యక్షునిగా చుంచు సురేష్

**పెద్దపల్లిప్రతినిధి, (ప్రజావీక్షణం)**

పెద్దపల్లి పట్టణ వ్యాన్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా చుంచు సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం స్థానికంగా నిర్వహించిన అసోసియేష న్ సర్వసభ్య సమావేశంలో సభ్యులంతా ఏకగ్రీవ తీర్మా నం చేసి ఆయనకు మరోసా రి అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. గతంలో ఆయన సంఘానికి అందిం చిన నిస్వార్థ సేవలను, వ్యాన్ యజమానులు, డ్రైవర్ల సమస్యల పరిష్కారంలో చూపిన చొరవను కొనియాడిన సభ్యులు, ఆయన సమర్థవంతమైన నాయకత్వాన్ని బలపరుస్తూ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా అలవపాటి అజయ్ కుమార్, ఉపాధ్యక్షుడిగా బండి రాజబాబు, కార్యదర్శి గా గంట అరుణ్ కుమార్, కోశాధికారిగా జీజుల చంద్రశేఖర్, ముఖ్య సలహాదారులుగా బూత్కూ రి తిరుపతి, ఎండి జహీర్, మూర్తి, మేరదుద్దీన్, సదయ్య, ఇర్ఫాన్, చంద్రబా బు, శ్రీనివాస్, బండి రఘు,రమేష్, ఎగ్ బాల్ తదితరులను నియమించా రు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చుంచు సురేష్ మాట్లాడుతూ తనపై విశ్వాసముంచి తిరిగి అధ్యక్ష పగ్గాలు అందించిన అసోసియేషన్ కుటుంబ సభ్యులందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. వ్యాన్ కార్మికుల, యజమానుల హక్కుల పరిరక్షణకు, వారి సంక్షేమా నికి నిరంతరం పాటుపడతా నని, అందరినీ సమన్వయం చేసుకుంటూ అసోసియేషన్ ను మరింత బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను సంఘ ప్రతినిధులు, మిత్రులు శాలువాలు, పూలమాల లతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశా రు.



# జుజ్జూరు అభివృద్ధే లక్ష్యం.. 18 హామీలతో సర్పంచ్ అభ్యర్థి దేవరకొండ వెన్నెల ప్రజల ముందుకు!

## మండల కేంద్రం నుంచి సాగునీటి వరకు.. పేదల సంక్షేమం, యువతకు ఉపాధి, మహిళల స్వయం ఉపాధికి పెద్దపీట

**జుజ్జూరు, ఆగస్టు 22. (ప్రజావీక్షణం)**

### 1. మండల కేంద్రం

ముందుగా, జుజ్జూరు గ్రామానికి మండల కేంద్రాన్ని ఏర్పాటు చేసిన గత ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటూ, ఇప్పుడున్న ప్రభుత్వం కూడా మండల కేంద్రానికి సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.మండల కేంద్రం సూర్యచంద్రులు ఉన్నంతకాలం జుజ్జూరు గ్రామంలోనే ఉండాలంటే, గ్రామానికి అందుబాటులో, అనువైన రెండు ఎకరాల భూమిని సేకరించి, అన్ని కార్యాలయాలను ఒకే చోట నిర్మించేలా కృషి చేస్తాను. ఇందుకోసం ఎమ్మెల్యే సహకారంతో, స్థానిక ఎంపీ సహకారంతో, ముఖ్యమంత్రి నిధుల ద్వారా, రాజ్యసభ సభ్యుల ద్వారా, కేంద్ర పట్టణ, గ్రామీణ అభివృద్ధి మంత్రి గారి ద్వారా, ఆర్థికంగా స్థిరపడిన మన గ్రామవాసుల ద్వారా నిధులను సేకరించి, పై కార్యక్రమాన్ని పూర్తి చేయడం నా ప్రధాన లక్ష్యం.అలాగే, మండల కేంద్రానికి సంబంధించి ఏవైనా కోర్టు కేసులు ఉంటే, ఆ కేసులకు సంబంధించి నా మిత్రులైన హైకోర్టు లేదా సుప్రీంకోర్టు అడ్వకేట్లతో కేసులు వాదించేలా చూస్తానని హామీ ఇస్తున్నాను.

### 2. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, గృహాలు

జుజ్జూరు గ్రామంలో ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు కాపురం చేస్తున్నాయి. ఆడపిల్లలు ఉన్న కుటుంబాల్లో కనీసం బాత్రూం కూడా లేని కుటుంబాలు మన గ్రామంలో ఉన్నాయి.గత ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్లు కట్టించాలని చూసినప్పటికీ, కొన్ని కారణాల వల్ల ప్రజలు సొంతింటి కలకు దూరమై, బతుకు భారమై జీవిస్తున్నారు.
అలాంటి వారికి పంచాయతీ తీర్మానం ద్వారా ప్రధానమంత్రి కార్యాలయం, రాష్ట్ర ముఖ్యమంత్రి గారు, రెవెన్యూ మంత్రి గారు, జిల్లా కలెక్టర్ గారి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తాను. ఊరికి దగ్గరలో, ప్రజలకు అందుబాటులో ఉండేలా, ఇళ్లు లేని ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి, వాటిలోనే గృహాలు నిర్మించే విధంగా కృషి చేస్తానని ప్రమాణపూర్వకంగా మాట ఇస్తున్నాను.

### 3. ప్రైవేట్ బ్యాంకుల రుణ సమస్యలు

కుటుంబ అవసరాల కోసం ప్రైవేట్ బ్యాంకుల నుంచి ఇళ్లను తనఖా పెట్టి రుణాలు తీసుకొని, బ్యాంకులు విధించే అధిక వడ్డీలు కట్టలేక, వారి వేధింపులను తట్టుకోలేక పేద కుటుంబాలు నరకయాతన పడుతున్నాయి. కొన్ని సందర్భాల్లో ప్రైవేట్ బ్యాంకులు ఇళ్లను స్వాధీనం చేసుకుంటున్నాయి.
అలాంటి పేద కుటుంబాలకు అండగా నిలబడి, రుణాలు ఇచ్చిన బ్యాంకులు విధించే అధిక వడ్డీల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, రుణాల రద్దు లేదా ఉపశమనం కల్పించేందుకు కృషి చేస్తాను.

### 4. తెల్ల రేషన్ కార్డుదారులకు 35 కేజీల బియ్యం

జుజ్జూరు గ్రామంలో అందరూ నిరుపేద కుటుంబాలకు చెందినవారే. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ 35 కేజీల బియ్యం అందేలా, ప్రధానమంత్రి కార్యాలయం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి కృషి చేస్తాను.

### 5. నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

గ్రామంలో బీటెక్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివిన యువతకు ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షల కోసం ఉచిత శిక్షణ ఇప్పిస్తాను.

### 6. ఐటీఐ, పాలిటెక్నిక్ అభ్యర్థులకు అప్రెంటిస్‌షిప్

ఐటీఐ, పాలిటెక్నిక్ వంటి సాంకేతిక కోర్సులు పూర్తి చేసిన వారికి ప్రభుత్వ సంస్థల్లో అప్రెంటిస్‌షిప్ చేసే అవకాశం కల్పించేందుకు సహకరిస్తాను.

### 7. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

నిరుద్యోగ యువత ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు పొందేందుకు అవసరమైతే, నేను స్వయంగా ఆయా సంస్థల మేనేజ్‌మెంట్, హెచ్‌ఆర్ ప్రతినిధులతో మాట్లాడతాను. లేదా రాజ్యసభ సభ్యులతో ఫోన్ ద్వారా మాట్లాడించి, మీకు ఉద్యోగం రావడానికి సహకరిస్తాను.

### 8. నిరుపేద ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం మరియు నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు

జుజ్జూరు సర్పంచ్ గా ఎన్నికైన తర్వాత ప్రభుత్వం ఇస్తున్న సర్పంచ్ జీతం నిరుపేద ఆడపిల్లలకు వివాహమైనప్పుడు, వారికి కొంత ఆర్థిక సహాయం అందిస్తాను.
అలాగే చదువుకుంటున్న నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు ఫీజులు కట్టలేని వారికి ఫీజులు కడతాను

### 9. మహిళలకు స్వయం ఉపాధి

మహిళలు కూలి పనులు చేసుకోలేక, పూట గడవని పరిస్థితుల్లో పొలం పనులకు వెళ్లడం వల్ల వారి ఆరోగ్యం దెబ్బతింటోంది.
కాబట్టి, అలాంటి మహిళలు చిన్నచిన్న వ్యాపారాలు చేసుకొని స్వయం ఉపాధి పొందేందుకు స్వచ్ఛంద సంస్థల ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తాను.

### 10. భూమిలేని నిరుపేద కుటుంబాలకు భూములు

ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన భూమిలేని నిరుపేద కుటుంబాలకు వేముకుంట బంజరు భూమిని కేటాయించాలని, గ్రామ పంచాయతీ తీర్మానం ద్వారా భారత పార్లమెంట్‌లోని రాజ్యసభ సభ్యుల సహకారంతో, భారత ప్రధానమంత్రి గారి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి భూములు ఇప్పించడానికి కృషి చేస్తాను.

### 11. రైతులకు పంటల బీమా

జుజ్జూరు గ్రామంలో వర్షాలు లేక పంటలు పండక, ప్రభుత్వం కరువు ప్రాంతంగా ప్రకటించిన నేపథ్యంలో, బీమా చేసుకున్న ప్రతి రైతుకు పూర్తి బీమా పరిహారం మంజూరు చేయాలని కోరుతాను.పంచాయతీ తీర్మానం ద్వారా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి గారి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి, రైతులకు పూర్తి బీమా పరిహారం అందేలా కృషి చేస్తాను.




### 12. ఆరోగ్య సమస్యల్లో అండగా ఉంటాను

గ్రామంలో ఎవరికైనా ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలు వచ్చినా, ప్రభుత్వ ఆసుపత్రికి లేదా ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి డాక్టర్లతో మాట్లాడతాను. మీ ఆరోగ్యం కుదుటపడే వరకు, మీ కుటుంబంలోని ఒక మనిషిగా మీకు అండగా ఉంటాను.

### 13. కార్మికులకు ప్రమాద బీమా

జుజ్జూరు గ్రామంలోని లారీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, కారు డ్రైవర్లు, ఇతర మోటార్ రంగంలో పనిచేసేవారు, అలాగే తాపీ పనులు చేసే కార్మికులకు ప్రమాద బీమా లేకపోతే, వారి మొదటి టర్మ్ ఇన్సూరెన్స్ ప్రీమియాన్ని నేను చెల్లిస్తాను.

### 14. వితంతువులు, వికలాంగులు, వృద్ధులకు పెన్షన్లు

గత నెలలో వితంతువులు, వికలాంగులు, వృద్ధులు పెన్షన్ల మంజూరు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారందరికీ, పంచాయతీ తీర్మానం ద్వారా ముఖ్యమంత్రి గారి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి పెన్షన్లు మంజూరయ్యేలా కృషి చేస్తాను.గ్రామంలో ఇంకా ఎక్కువ మందికి పెన్షన్లు మంజూరు అయ్యేటట్లుగా కలెక్టర్ తో మాట్లాడే శాంక్షన్ చేయిస్తాను

### 15. ప్రతి ఇంటికీ తాగునీటి సౌకర్యం

జుజ్జూరు గ్రామంలో ఫ్లోరైడ్ ఎక్కువగా ఉండటం వల్ల మంచినీటి సమస్య ఉంది. కృష్ణానది ఒడ్డున గల పైలట్ ప్రాజెక్టు నుంచి మన ఊరికి వస్తున్న పైపులైన్‌కు మోటార్లు ఏర్పాటు చేయించి, గ్రామంలోని ప్రతి ఇంటికీ మంచినీటి సౌకర్యాన్ని కల్పిస్తాను.

### 16. డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు

గ్రామంలో మురుగునీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థను నిర్మించి, దోమకాట్లు, విషజ్వరాల బారిన ప్రజలు పడకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచే చర్యలు చేపడతాను.
గ్రామాన్ని స్వచ్ఛ జుజ్జూరుగా తీర్చిదిద్దుతాను. అలాగే, వీధి దీపాల వ్యవస్థను కూడా పటిష్టపరుస్తాను.

### 17. నాగార్జున సాగర్ జలాలను జుజ్జూరుకు తీసుకురావడం

జుజ్జూరు గ్రామం మెట్ట ప్రాంతం. వర్షాలు వస్తేనే పంటలు పండుతాయి. పంటలు పండితేనే రైతులు బాగుంటారు, రైతు కూలీలు బాగుంటారు, గ్రామ ప్రజలు సంతోషంగా ఉంటారు.అలాంటి మెట్ట ప్రాంతానికి ఈ సంవత్సరం నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి చుక్క నీరు కూడా రాకపోవడం వల్ల, మెట్ట ప్రాంతంలో వేసిన పంటలన్నీ ఎండిపోయి రైతులు కంటిమీద కునుకు లేక, కళ్లలో కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. రైతు కూలీలు వలస వెళ్లిపోతున్నారు.పంట పొలాల్లో పనులు లేక, రైతు కూలీలు విజయవాడ పరిసర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. ముఖ్యంగా, మహిళలు రాత్రిపూట ప్రాణాలకు తెగించి ఆటోల ద్వారా విజయవాడ పరిసర ప్రాంతాలకు పనుల కోసం వెళ్తున్నారు.జుజ్జూరు గ్రామానికి నాగార్జున సాగర్ జలాలు వచ్చేందుకు కలెక్టర్ గారి దృష్టికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి, సాగర్ జలాలను జుజ్జూరు గ్రామానికి తీసుకువచ్చేందుకు బాధ్యత తీసుకుంటాను.

### 18. కరువు సమయంలో పేద కుటుంబాలకు ఆహార సహాయం

రాబోయే రోజుల్లో కరువు వచ్చే సూచనలు ఇప్పుడే కనిపిస్తున్నాయి. ఎల్ నినో (జుశ్రీ చీఅశీ) ప్రభావం వల్ల కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో, పూట గడవని కుటుంబాలకు స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా ఆహార పదార్థాలను సేకరించి, పేద కుటుంబాలకు పంపిణీ చేస్తాను. నా ప్రమాణం మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేయడానికి కృషి చేస్తాను. నేను ఎన్నికల్లో బీసీ మహిళగా పోటీ చేయడానికి రిజర్వేషన్ ద్వారా అవకాశం కల్పించిన బాబాసాహెబ్ అంబేద్కర్ కన్న కలలను నెరవేరుస్తానని ప్రమాణపూర్వకంగా చెబుతున్నాను. అలా చేయని పక్షంలో, నా జేబులోనే రాజీనామా పత్రం ఉంటుంది. ఎప్పుడైనా నా వల్ల ప్రజలకు ఇబ్బంది కలిగితే, నా రాజీనామా పత్రాన్ని కలెక్టర్ అందించి, సర్పంచ్ పదవికి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉంటాను. కావున, ప్రతి ఒక్క ఓటరు.మహిళ అయినా, పురుషుడైనా---ఒక్కసారి ఆలోచించండి. ఓటు అనే ఆయుధం మీ చేతుల్లోనే ఉంది మీరు ఓటు అనే ఆయుధంతో ఆశీర్వదిస్తే మన జుజ్జూరు గ్రామాన్ని రాష్ట్రపతి చేతుల మీదగా బహుమతి పొందే అంతగా అభివృద్ధి పరుస్తాను మీ ఇంట్లోని కూతురిలా నన్ను ఆదరించి, దేవరకొండ వెన్నెల అయిన నాకు బిగుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి, అఖండ మెజారిటీతో మీ ఇంటి బిడ్డను గెలిపిస్తారని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను.

# డీజే పాటలు.. యువత నృత్యాలు.. వైభవంగా అమ్మవారి శోభయాత్ర

**(ప్రజావీక్షణం) ఘట్కేసర్ అక్టోబర్ 22 గురువారం**

మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో దుర్గాభవాని యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గాభవాని అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు బుధవారం నిమజ్జన కార్యక్రమంతో ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిరోజూ అమ్మవారు ప్రత్యేక అలంకరణల్లో భక్తులకు దర్శన మివ్వడంతో స్థానికులు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం అమ్మవారి శోభాయాత్రను భక్తిశ్రద్ధల తో, వైభవంగా నిర్వహించారు. అలంకరించిన అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళు ్లండగా మార్గమధ్యంలో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు యువత మహిళలు డీజే పాటలలో డాన్సులు చేస్తూ కేరింతలు కొడుతూ ఎంజా య్ చేసారు . ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాభవాని అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు నిమజ్జనంతో భక్తిపూర్వక వాతావరణంలో ముగిశాయి....

# స్వేరో జిల్లా ఉపాధ్యక్షులుగా కృష్ణపల్లి సురేశ్, దుర్గం రవి ఎన్నిక

**ఆసిఫాబాద్,అక్టోబర్,22 (ప్రజావీక్షణం)**

జిల్లా స్వేరో నూతన కమిటీ ఉపాధ్యక్షులుగా కృష్ణపల్లి సురేశ్, దుర్గం రవి ఎన్నికయ్యారు. కాగజ్ నగర్ పట్టణంలోని ప్రాణహిత నిలయంలో రాష్ట్ర కమిటీ అధ్యక్షతన కొదపక రమేశ్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షుడిగా కె. శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కృష్ణపల్లి సురేశ్, దుర్గం రవి, గౌరవ అధ్యక్షుడిగా డోంగ్రే సురేశ్, ప్రధాన కార్యదర్శిగా గోలేటి నాగేశ్ తో పాటు వివిధ హోదాల్లో సభ్యులను ఎంపిక చేశారు. సోషల్ మీడియా ఇన్ ఛార్జిగా దుర్గం సాయి కృష్ణకు బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా నూతన ఉపాధ్యక్షుడు కృష్ణపల్లి సురేశ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



స్వేరో ఉద్యమ ఆశయాలకు అనుగుణంగా విద్యా చైతన్యం, సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం, యువత అభ్యున్నతి కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలకు స్వేరో లక్ష్యాలను చేరవేస్తూ విద్య ద్వారా సానుకూల మార్పు తీసుకురావడానికి కృషి చేస్తానని, గ్రామీణ విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు, పోటీ పరీక్షలపై అవగాహన కల్పిస్తానని పేర్కొన్నారు. పదవులు వ్యక్తిగత గుర్తింపు కోసం కాక ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులు, యువతకు ఉపయోగపడే కార్యక్రమాలకు అవకాశంగా భావించాలని అన్నారు.

GENERAL NEWS
23 శుక్రవారం అక్టోబర్ 2026
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం
దినపత్రిక

# రామడుగులో ఘనంగా తెలంగాణ పోరాటయోధులు పండగ సాయన్న జయంతి వేడుకలు:

రామడుగు(ప్రజా వీక్షణం )

రామడుగు మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం సదర్ పెద్ద మనిషి రాగం లచ్చన్న ఆధ్వర్యంలో స్థానిక పోచమ్మ చౌరస్తాలో గురువారం పండగ సాయన్నముదిరాజ్ 174వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పండగ సాయన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ నిజాం కాలంలో భూస్వాములు పెత్తందారులు పటేల్లు కర్ణాలు దోపిడీలు ఆగడాల నుంచి రక్షణ కల్పించి ధాన్యాగారాలను కొల్లగొట్టి పేద ప్రజలకు పంచి వారి ఆకలి తీర్చిన విప్లవ వీరుడని వారు కొనియాడారు. పండుగ సాయన్న ముదిరాజ్ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో ముద్రించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు ఉత్తం రాయమల్లు జిట్టవేణి అంజిబాబు రాగం వెంకటి ఈగ రాజేశం మామిడి తిరుపతి జిట్టవేణి రమేష్ మామిడి రాజు మామిడి సుదర్శన్ సామంతుల మునీందర్ పెసరి రాజమౌళి బసరవేణి లక్ష్మణ్ మామిడి తిరుపతి రాగం సతీష్ మామిడి సాయితేజ మన్నే మధు బోయిని తిరుపతి వార్డు సభ్యులు మామిడి శ్రావణ్ కుమార్ సామంతుల సుజాత తిరుపతి నీలం అరుణ లక్ష్మణ్ కారుపాకల నరేష్ ఉత్తమ్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు స్పీడ్ అప్ కావాలి

మండలానికి 6 గురు ప్రత్యేక అధికారుల నియామకం

ఒక్కో అధికారి 4,5 గ్రామలలో ఇందిరమ్మ ఇండ్ల పర్యవేక్షణ

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో మెదక్ జిల్లా మొదటి స్థానంలో నిలవాలి.....

స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి.....లి

మండలాల వారీగా ప్రతీ గ్రామంలో లబ్ధిదారులతో సమావేశం నిర్వహించాలి.....

ఇంకా పనులు ప్రారంభించని లబ్ధిదారులు నిర్మాణ పనులు ప్రారంభించాలి

ఇళ్ల నిర్మాణంలో ఏవైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళాలి.....

సమస్య వచ్చిందని పనులు ఆగకూడదు.....

ఒక్క ఇల్లు కూడా కట్టుకోకుండా, ఉండద్దు.....

మంజూరైన ప్రతి ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి

ప్రత్యేక డ్రైవ్ తో ఇందిరమ్మ ఇళ్ల పర్యవేక్షణ

జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్



మెదక్ 22 అక్టోబర్ 2026(ప్రజా వీక్షణం ) ప్రతినిధి,

జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు స్పీడ్ అప్ కావాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంజూరైన ప్రతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ లి అన్నారు. గురువారం కలెక్టర్ ప్రతిమసింగ్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై ఒక ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడారు . జిల్లాలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు స్పీడ్ అప్ కావడానికి మండలానికి ఆరుగురు ప్రత్యేక అధికారులను నియమించినట్లు వివరించారు. ఒక్కో అధికారి నాలుగైదు గ్రామాల్లో జరిగే ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పరిశీలించి, మొదటి ,రెండో విడతలో పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల లబ్ధిదారులను మోటివేషన్ చేసి నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రణాళికలు చేయాలని ఆదేశించారు. రానున్న పది రోజుల్లో మొదలుకాని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు మొదలు పెట్టేందుకే ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఇంటి నిర్మాణం వేగవంతంగా అయ్యేందుకు తీసుకోవలసిన చర్యలను తెలుసుకొని, ఆ దిశగా కృషి చేయాలన్నారు.ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ఇళ్ల నిర్మాణాల విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకొని, అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.మండలాల్లో నియామకమైన ప్రత్యేక అధికారులు గ్రామాల్లో మొదటి, రెండో విడతలో ఇండ్లు మొదలుపెట్టని లబ్ధిదారులతోని నేరుగా కలిసి వారి ఇంటి నిర్మాణాలు పూర్తి చేసేలా అవగాహన కల్పించలన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు అతి తక్కువ ఖర్చుతో ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేలా వివరించాలన్నారు. ఆర్థికంగా స్తోమత లేని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పై ప్రత్యేక చొరవ చూపి తక్కువలో ఇల్లు పూర్తయ్యేలా సహకరించాలని సూచించారు.

# నాగర్ కర్నూల్ జిల్లా పండుగ సాయన్న స్ఫూర్తితో ముందుకు సాగాలి: ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పండుగ సాయన్న

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి(ప్రజా వీక్షణం ) అక్టోబర్ 22

నాగర్ కర్నూల్‌లో పండుగ సాయన్న విగ్రహ స్థాపనకు శంకుస్థాపన కేసరి సముద్రం ట్యాంక్‌బండ్‌పై విగ్రహ ఏర్పాటుకు శ్రీకారం మత్స్యకారుల సహకార సంఘం ఆధ్వర్యంలో విగ్రహ స్థాపన కార్యక్రమం ముదిరాజ్ బిడ్డ పండుగ సాయన్న ఆశయ సాధనకు కృషి చేయాలి ముదిరాజులకు, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటా: ఎమ్మెల్యే నాగర్ కర్నూల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా పండుగ సాయన్న విగ్రహ ఆవిష్కరణను భారీ ఎత్తున నిర్వహిస్తాం విగ్రహ ఆవిష్కరణకు ప్రముఖ నాయకులను ఆహ్వానిస్తాం మత్స్యకారుల సంఘానికి అన్ని విధాలా సహకరిస్తా: డాక్టర్ రాజేష్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర, వైస్ చైర్మన్ బాదం రమేష్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మత్స్యకార సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు




# ఏఎంసీ చైర్మన్ ను పరామర్శించిన డిసిపి

కమాన్ పూర్ (ప్రజా వీక్షణం ) అక్టోబర్ 22.

కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వైనాల రాజు తండ్రి వై నాల సాంబయ్య మరణించిన విషయం తెలుసుకొని వైనల రాజు సోదరుడు వై నా ల వినోద్ ను పెద్దపెల్లి జిల్లా డిసిపి రామ్ రెడ్డి గోదావరిఖని ఏసిపి మడత రమేష్ గోదావరిఖని టూ టౌన్ సిఐ నక్కా ప్రసాద్ కమాన్ పూర్ ఎస్ఐ కొట్టే ప్రసాద్ పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ గురువారం పరామర్శించారు. వారిని పరామర్శించి వారి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది .వారికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు కుటుంబంలో కుటుంబంలో ఇటువంటి విషాదం జరిగినప్పుడు ధైర్యంతో ముందుకు సాగాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి బండ రమేష్ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ ఏఎంసీ డైరెక్టర్ దాసరి గట్టయ్య పెంచికల్పేట ఉప సర్పంచ్ చొప్పరి శేఖర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ మైనార్టీ నాయకులు ఎండి అప్సర్ ఎండి జావిద్ యూసుఫ్ లల్లు జూలపల్లి వార్డు సభ్యుడు సొప్పరి సంతోష్ మాదాసు విజయ్ పరామర్శించడం జరిగింది.



# అపవిత్ర నిమజ్జనానికి పరిహారంగా గోదావరి జలాలతో పవిత్రీకరణ!



మురుగు నీటిలో అమ్మవార్ల విగ్రహాల నిమజ్జనం.. హిందువుల మనోభావాలతో చెలగాటమా?

అపవిత్రమైన ప్రదేశాన్ని కాలేశ్వరం త్రివేణి సంగమం జలాలతో శుద్ధి చేసిన బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి

బాధ్యులు హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి.. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదు

(ప్రజా వీక్షణం ), గోదావరిఖని :

రామగుండం నియోజకవర్గంలో దుర్గాభవాని అమ్మవార్ల విగ్రహాల నిమజ్జనం కోసం మురుగు, డ్రైనేజీ నీటితో నిండిన ప్రాంతాన్ని కేటాయించడంపై తీవ్ర వివాదం చెలరేగింది. నవరాత్రుల సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, పవిత్రంగా భావించిన అమ్మవార్ల విగ్రహాలను అపరిశుభ్రమైన నీటిలో నిమజ్జనం చేయాల్సిన పరిస్థితి కల్పించడం హిందూ సమాజం మనోభావాలను దెబ్బతీసిందని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు పరిహారంగా కాలేశ్వరం త్రివేణి సంగమం నుంచి పవిత్ర జలాలను తీసుకువచ్చి, నిమజ్జన ప్రాంతాన్ని శుద్ధి చేయడంతో పాటు అమ్మవార్ల విగ్రహాలపై ఆ జలాలను చల్లి పూజలు నిర్వహించారు.

కాళ్లు కడుక్కోవడానికి కూడా పనికిరాని ప్రాంతంలో నిమజ్జనమా?

రామగుండం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే అమ్మవార్ల విగ్రహాల నిమజ్జనం కోసం అధికారులు ఒక ప్రత్యేక స్థలాన్ని ఏర్పాటు చేసి, అక్కడే నిమజ్జనం చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు ముందుగానే సమాచారం ఇచ్చారని సంధ్యారాణి తెలిపారు. అయితే, అక్కడికి వెళ్లి పరిశీలించగా కనీసం మనుషులు కాళ్లు కడుక్కోవడానికి కూడా పనికిరాని విధంగా మురుగు, డ్రైనేజీ నీటితో నిండిన ప్రాంతం కనిపించిందని ఆవేదన వ్యక్తం చేశారు.నవరాత్రుల తొమ్మిది రోజుల పాటు భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి, హోమాలు, యజ్ఞాలు, పూజలు, అన్నదానాలు నిర్వహించి అమ్మవారిని ఆరాధిస్తారని పేర్కొన్నారు. అలాంటి పవిత్రమైన అమ్మవార్ల విగ్రహాలను మురుగు నీటిలో నిమజ్జనం చేయాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని అన్నారు. నిమజ్జనం కోసం కనీస పరిశుభ్రత, తగిన నీటి సదుపాయాలు కల్పించడంలో సంబంధిత అధికారులు విఫలమయ్యారని విమర్శించారు.కాలేశ్వరం నుంచి పవిత్ర జలాలు.. అపవిత్రమైన ప్రదేశానికి శుద్ధి అమ్మవార్ల విగ్రహాల నిమజ్జనానికి కేటాయించిన ప్రాంతం అపరిశుభ్రంగా ఉండటంపై నిరసన వ్యక్తం చేసిన కందుల సంధ్యారాణి, కాలేశ్వరం త్రివేణి సంగమం నుంచి పవిత్ర జలాలను తీసుకువచ్చారు. అనంతరం ఆ జలాలతో నిమజ్జన ప్రాంతాన్ని శుద్ధి చేసి, అమ్మవార్ల విగ్రహాలపై పవిత్ర జలాలను చల్లి పూజలు నిర్వహించారు.అమ్మవార్లకు జరిగిన అపచారానికి పరిహారంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు జరిగిన అపచారానికి బాధ్యులైన వారిని క్షమించాలని కోరుతూ గుంజీలు తీశారు.భక్తుల విశ్వాసాలకు, హిందూ సంప్రదాయాలకు తగిన గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత పాలకులు, ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందని ఆమె స్పష్టం చేశారు.వినాయక నిమజ్జనం నుంచి బతుకమ్మ వరకు ఇదే దుస్థితి! గతంలో వినాయక విగ్రహాల నిమజ్జనానికి సరైన నీటి వసతి కల్పించకపోవడంతో ఇసుకలో నిమజ్జనం చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని సంధ్యారాణి గుర్తుచేశారు. బతుకమ్మ పండుగ సమయంలోనూ అపరిశుభ్రమైన నీటిలో బతుకమ్మలను నిమజ్జనం చేయాల్సి వచ్చిందని విమర్శించారు.ప్రతి పండుగకు ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసి, భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఏటా ఇలాంటి సమస్యలు ఎదురవుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారం చూపకపోవడం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు.ఎమ్మెల్యే, ప్రభుత్వం, కార్పొరేషన్ అధికారులే బాధ్యత వహించాలి అఈ ఘటనకు బాధ్యులైన ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వం, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులందరూ హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని కందుల సంధ్యారాణి డిమాండ్ చేశారు.భవిష్యత్తులో వినాయక నిమజ్జనం, బతుకమ్మ నిమజ్జనం, దుర్గాదేవి విగ్రహాల నిమజ్జనాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వతమైన, పరిశుభ్రమైన నిమజ్జన వేదికను ఏర్పాటు చేయాలని కోరారు. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ముందస్తు ప్రణాళికలతో తగిన నీటి వసతులు, పారిశుద్ధ్య ఏర్పాట్లు చేయాలని సూచించారు.మతపరమైన పండుగల సమయంలో ప్రజల విశ్వాసాలకు భంగం కలగకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతమైతే సహించేది లేదని ఆమె హెచ్చరించారు.బీజేపీ నాయకులు, కార్యకర్తల పాల్గొనడం ఈ కార్యక్రమంలో లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, కోడూరు రమేష్, అయోధ్య తిరుపతి, జక్కుల పద్మ, బియ్యాల మహేందర్, అంకార్ భరత్, పాకాల నరసింహారెడ్డి, జక్కన బాలు, బూడిద హర్ష, సాతిరి గంగరాజు, హనుమాన్ల వెంకటేష్, మీస వికాస్, శంకర్, శిలారపు కళ్యాణ్, ఎరుకొండ తిరుపతి, తరుణ్, అరవింద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి పరిరక్షణే సమాజ అభ్యున్నతికి మార్గం!

శారదానగర్‌లో భక్తిశ్రద్ధలతో ఆయుధపూజ, షమీ పూజ

యువతలో ధర్మం, దేశభక్తి, మహిళా గౌరవం వంటి విలువలను పెంపొందించాలి: అయోధ్య రవీందర్

(ప్రజా వీక్షణం ),గోదావరిఖని:



భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని విశ్వహిందూ పరిషత్ వివాహ కార్యదర్శి అయోధ్య రవీందర్ పిలుపునిచ్చారు. సంప్రదాయాలు సమాజానికి బలాన్ని, ఐక్యతను అందిస్తాయని, వాటి గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయాలని ఆయన సూచించారు.విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని గోదావరిఖని శారదానగర్‌లోని విశ్వహిందూ పరిషత్ భవనంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఆయుధపూజ, షమీ పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా రాజరాజేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం సంప్రదాయబద్ధంగా ఆయుధపూజ, షమీ పూజలు చేపట్టారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొని, పరస్పరం అలాయ్ బలాయ్ చేసుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ సందర్భంగా అయోధ్య రవీందర్ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలోని హిందూ బంధువులందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు కేవలం ఆచారాలకే పరిమితం కాకుండా, సమాజానికి మార్గనిర్దేశం చేసే విలువలని పేర్కొన్నారు. యువతలో ధర్మం, క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యత పట్ల అవగాహన పెంపొందించేందుకు కుటుంబాలు, పెద్దలు కృషి చేయాలని కోరారు.దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మహిళా శక్తి, ఆత్మవిశ్వాసం, ధైర్యానికి ప్రతీకగా నిలుస్తాయని అయోధ్య రవీందర్ పేర్కొన్నారు. బాలికల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మస్థైర్యం పెంపొందించేలా ప్రోత్సహించాలని సూచించారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

SPORTS/ BUSINESS

23 శుక్రవారం అక్టోబర్ 2026

II

www.prajaveekshanam.in



# 2027 ప్రపంచకప్‌లో సీనియర్లు..

## కోహ్లీ, రోహిత్ భవితవ్యంపై బీసీసీఐ చీఫ్ క్లారిటీ

టీమిండియా సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ 2027 ప్రపంచకప్‌లో ఆడతారా? లేదా? అనే చర్చకు బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ తెరదించారు. వారిద్దరి ఎంపికకు వయసు ఏమాత్రం అడ్డంకి కాదని స్పష్టం చేశారు. ఆటగాళ్లు పూర్తి ఫిట్‌నెస్‌తో ఉండి, అత్యున్నత స్థాయిలో రాణిస్తున్నంత కాలం జట్టులో కొనసాగుతారని హామీ ఇచ్చారు. గత కొంతకాలంగా జట్టులో వారి స్థానంపై జరుగుతున్న చర్చకు ఈ వ్యాఖ్యలతో ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేశారు.'స్పోర్ట్‌స్టార్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మన్హాస్ మాట్లాడుతూ.. "నా దృష్టిలో, ఎంపికకు ఫిట్‌నెస్, ప్రదర్శన మాత్రమే ప్రామాణికం కావాలి, వయసు కాదు. ఒక ఆటగాడు ఫిట్‌గా ఉండి, దేశం కోసం మ్యాచ్‌లు గెలిపిస్తూ, అద్భుతంగా ఆడుతుంటే, మనం దానిపైనే దృష్టి పెట్టాలి" అని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలతో సీనియర్ ఆటగాళ్ల అభిమానులకు ఊరట లభించినట్లయింది.మన్హాస్ వ్యాఖ్యలకు బలం చేకూరుస్తూ కోహ్లీ, రోహిత్ ఇటీవలి కాలంలో అద్భుతమైన ఫామ్‌ను ప్రదర్శిస్తున్నారు. విరాట్ కోహ్లీ ఆడిన చివరి ఐదు వన్డే ఇన్నింగ్స్‌లలో 76.75 సగటుతో 307 పరుగులు సాధించాడు. ఇందులో గత నెల వెస్టిండీస్‌పై సాధించిన అజేయ 139 పరుగుల సెంచరీ కూడా ఉంది.అదే సమయంలో రోహిత్ శర్మ తన ఫామ్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాడు. అతను ఆడిన చివరి ఐదు వన్డేల్లో 77.80 సగటుతో 389 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. ఈ నెల ప్రారంభంలో ఇంగ్లండ్‌పై చేసిన 138 పరుగులు కూడా ఇందులో భాగమే.విరాట్, రోహిత్ వంటి సీనియర్ల అనుభవం యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు ఎంతగానో ఉపయోగపడుతుందని మన్హాస్ అభిప్రాయపడ్డారు. "శుభ్‌మన్ ఇప్పటికే గుజరాత్ టైటాన్స్‌కు, భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆ అనుభవం ప్రపంచకప్‌లో అతనికి కలిసొస్తుంది. జట్టులో విరాట్, హార్దిక్, రోహిత్ వంటి వారు ఉండటం గిల్‌కు కచ్చితంగా ఒక ప్రయోజనం. జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్ కెప్టెన్‌గా, మరొకరు ఫీల్డింగ్ యూనిట్‌కు నాయకత్వం వహించడం ద్వారా పనిభారాన్ని పంచుకోవచ్చు. గిల్ చాలా సమర్థుడు, సీనియర్లు అతనికి అండగా ఉండటం జట్టుకు మేలు చేస్తుంది" అని మన్హాస్ వివరించారు.

# నమన్ ధీర్ విధ్వంసం.. న్యూజిలాండ్‌పై భారత్ సంచలన విజయం



-ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 1--0 ఆధిక్యంలోకి భారత్

-ఓపెనర్లు సంజు శాంసన్, అభిషేక్ శర్మ అదిరిపోయే ఆరంభం

-226 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించిన భారత్

-15 బంతుల్లోనే 42 పరుగులు చేసి మ్యాచ్ స్వరూపాన్ని మార్చేసిన నమన్ ధీర్

-కీలక ఇన్నింగ్స్ ఆడిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్

న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టీ20లో టీమిండియా నాలుగు వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని అందుకుంది. క్రైస్ట్‌చర్చ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో 226 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ మరో రెండు బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. ఒక దశలో వరుస వికెట్లతో ఒత్తిడిలో పడిన భారత జట్టును చివర్లో నమన్ ధీర్ తన మెరుపు బ్యాటింగ్‌తో గెలుపు తీరాలకు చేర్చాడు. కేవలం 15 బంతుల్లోనే 42 పరుగులు చేసి మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ 1--0 ఆధిక్యంలోకి వెళ్లింది. భారత్ ఛేదనలో ఓపెనర్లు సంజు శాంసన్, అభిషేక్ శర్మ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు కేవలం 5.5 ఓవర్లలోనే 93 పరుగులు జోడించారు. అభిషేక్ 12 బంతుల్లో 29 పరుగులు చేసి మైకేల్ బ్రేస్‌వెల్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఆ తర్వాత సంజు శాంసన్ 33 బంతుల్లో 67 పరుగులు చేసి మిచెల్ శాంట్నర్ బౌలింగ్‌లో వికెట్ కోల్పోయాడు. తిలక్ వర్మ 11 బంతుల్లో 6 పరుగులు చేసి బ్రేస్‌వెల్‌కు చిక్కగా, ఇషాన్ కిషన్ 3 బంతుల్లో ఒక్క పరుగు చేసి శాంట్నర్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. దీంతో భారత్ 122 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అక్షర్ పటేల్ 14 బంతుల్లో 24 పరుగులు చేసి లాకీ ఫెర్గూసన్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఆ సమయంలో శ్రేయస్ అయ్యర్ కీలకంగా నిలిచి పరుగులు సాధించగా, చివర్లో నమన్ ధీర్ 15 బంతుల్లో 42 పరుగులతో విధ్వంసం సృష్టించాడు. దాంతో, భారత్ 19.4 ఓవర్లలో 230/6తో లక్ష్యాన్ని ఛేదించింది. అంతకుముందు టాస్ గెలిచిన భారత్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. న్యూజిలాండ్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 225 పరుగులు చేసింది. ఆ జట్టు ఓపెనర్లు టిమ్ సీఫర్ట్ 17 బంతుల్లో 24, ఫిన్ అలెన్ 24 బంతుల్లో 45 పరుగులతో వేగంగా ఆడారు. సీఫర్ట్‌ను మయాంక్ యాదవ్ ఔట్ చేయగా, అలెన్‌ను అక్షర్ పటేల్ పెవిలియన్‌కు పంపాడు. డారిల్ మిచెల్ 19 బంతుల్లో 28 పరుగులు చేసి అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఆ తర్వాత గ్లెన్ ఫిలిప్స్ భారత బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 40 బంతుల్లో 82 పరుగులతో అజేయంగా నిలిచాడు. బెవన్ జాకబ్స్ 16 బంతుల్లో 31 పరుగులు చేశాడు. మైకేల్ బ్రేస్‌వెల్ 6 బంతుల్లో 7 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. భారత బౌలింగ్‌లో మయాంక్ యాదవ్ 40 పరుగులిచ్చి ఒక వికెట్, అర్ష్‌దీప్ సింగ్ 45 పరుగులిచ్చి ఒక వికెట్, అక్షర్ పటేల్ 51 పరుగులిచ్చి ఒక వికెట్ సాధించారు. భారీ అంచనాల మధ్య జట్టులో చేరిన భువనేశ్వర్ కుమార్ నాలుగు ఓవర్లలో 49 పరుగులిచ్చాడు. ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. నితీశ్ కుమార్ రెడ్డి కూడా నాలుగు ఓవర్లలో 40 పరుగులు సమర్పించుకున్నాడు. భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సంజు శాంసన్ అందించిన మెరుపు ఆరంభం, శ్రేయస్ అయ్యర్ పోరాటం, నమన్ ధీర్ చివరి దశలో చూపిన దూకుడు భారత్ విజయానికి ప్రధాన కారణాలయ్యాయి. ఈ గెలుపుతో టీమిండియా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో శుభారంభం చేసింది.

# వన్డేల్లో ఫాస్టెస్ట్ డబుల్ సెంచరీ..

## గిల్ రికార్డు బద్దలు కొట్టిన ఇంగ్లండ్ కెప్టెన్



-వన్డేల్లో వేగవంతమైన డబుల్ సెంచరీ నమోదు చేసిన హ్యారీ బ్రూక్

-114 బంతుల్లో ద్విశతకం బాది శుభ్‌మన్ గిల్ రికార్డు బ్రేక్

-శ్రీలంకపై 116 బంతుల్లో 202 పరుగులు చేసిన ఇంగ్లండ్ కెప్టెన్

-వన్డేల్లో డబుల్ సెంచరీ సాధించిన తొలి ఇంగ్లండ్ ఆటగాడిగా చరిత్ర

-బ్రూక్ విధ్వంసంతో 4 వికెట్లకు 429 పరుగుల భారీ స్కోరు చేసిన ఇంగ్లండ్

ఇంగ్లండ్ వైట్ బాల్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ వన్డే క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. అత్యంత వేగంగా డబుల్ సెంచరీ బాదిన ఆటగాడిగా ప్రపంచ రికార్డును తన పేరున లిఖించుకున్నాడు. గురువారం రావల్పిండి వేదికగా శ్రీలంకతో జరిగిన త్రై-సిరీస్ మ్యాచ్‌లో బ్రూక్ ఈ అద్భుతమైన ఫీట్ సాధించాడు. కేవలం 114 బంతుల్లోనే డబుల్ సెంచరీ మార్క్‌ను అందుకుని, భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రికార్డును బద్దలు కొట్టాడు.ఈ మ్యాచ్‌లో ఆరంభం నుంచే శ్రీలంక బౌలర్లపై విరుచుకుపడిన హ్యారీ బ్రూక్, తన అటాకింగ్ గేమ్‌తో మైదానం నలువైపులా పరుగుల వరద పారించాడు. ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో తన డబుల్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. చివరి బంతికి ఔటైనప్పటికీ, అప్పటికే జరగాల్సిన నష్టాన్ని శ్రీలంకకు మిగిల్చాడు. మొత్తం 116 బంతులు ఎదుర్కొన్న బ్రూక్.. 21 ఫోర్లు, 10 భారీ సిక్సర్లతో 202 పరుగులు చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ముఖ్యంగా శ్రీలంక బౌలర్లు ఎషాన్ మలింగ, దసున్ షనక, జనిత్ లియానగే బౌలింగ్‌లో 200కు పైగా స్ట్రైక్ రేట్‌తో చెలరేగిపోయాడు.ఈ ఇన్నింగ్స్‌తో బ్రూక్ పలు అరుదైన రికార్డులను సొంతం చేసుకున్నాడు. ఇటీవల వెస్టిండీస్‌పై శుభ్‌మన్ గిల్ 117 బంతుల్లో నెలకొల్పిన ఫాస్టెస్ట్ డబుల్ సెంచరీ రికార్డును బ్రూక్ అధిగమించాడు. అంతేకాకుండా, వన్డే క్రికెట్‌లో డబుల్ సెంచరీ సాధించిన తొలి ఇంగ్లండ్ ఆటగాడిగా నిలిచాడు. ఇంతకుముందు బెన్ స్టోక్స్ (182) పేరిట ఉన్న అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డును బ్రూక్ చెరిపేశాడు. 2023 ప్రపంచకప్‌లో ఆఫ్ఘనిస్థాన్‌పై గ్లెన్ మాక్స్‌వెల్ తర్వాత, నాన్-ఓపెనర్‌గా డబుల్ సెంచరీ చేసిన రెండో ఆటగాడు కూడా బ్రూకే.బ్రూక్ విధ్వంసకర బ్యాటింగ్‌తో ఇంగ్లండ్ జట్టు నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 429 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. ఇది ఇంగ్లండ్‌కు వన్డేల్లో నాలుగో అత్యధిక స్కోరు కావడం విశేషం.

# టీమిండియాను చాపెల్ ముక్కలు చేశాడు..

## భారత క్రికెట్‌లో అదే చీకటి అధ్యాయం: హర్భజన్ సింగ్



-గ్రెగ్ చాపెల్ కోచింగ్ కాలాన్ని చీకటి అధ్యాయంగా అభివర్ణించిన హర్భజన్

-జట్టులో 'విభజించు పాలించు' విధానాన్ని అమలు చేశాడని తీవ్ర ఆరోపణ

-సౌరవ్ గంగూలీతో చాపెల్ దారుణంగా ప్రవర్తించాడని వెల్లడి

-ఆటగాళ్ల మధ్య గొడవలు పెట్టి జట్టు ఐక్యతను దెబ్బతీశాడని విమర్శ

-2007 ప్రపంచకప్‌లో ఘోర వైఫల్యానికి చాపెల్ విధానాలే కారణమని వ్యాఖ్య

భారత క్రికెట్ జట్టు మాజీ కోచ్ గ్రెగ్ చాపెల్‌పై మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ సంచలన ఆరోపణలు చేశాడు. చాపెల్ కోచింగ్‌లో ఉన్న రెండేళ్ల కాలాన్ని భారత క్రికెట్ చరిత్రలోనే ఒక 'చీకటి అధ్యాయం'గా అభివర్ణించాడు. జట్టులో 'విభజించు, పాలించు' అనే దుర్మార్గపు విధానాన్ని అమలు చేసి, ఆటగాళ్ల మధ్య చిచ్చు పెట్టాడని తీవ్రంగా విమర్శించాడు. ఇటీవల ప్రఖర్ గుప్తా పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ భజ్జీ ఈ వ్యాఖ్యలు చేశాడు.2003 ప్రపంచకప్‌లో రన్నరప్‌గా నిలిచిన బలమైన భారత జట్టుకు 2005లో గ్రెగ్ చాపెల్ కోచ్‌గా నియమితులయ్యాడు. అయితే, అతని రాకతో జట్టులో ఐక్యత పూర్తిగా దెబ్బతిన్నదని హర్భజన్ ఆరోపించాడు. "ఆ రోజుల్లో చాపెల్.. దాదా (సౌరవ్ గంగూలీ)తో ప్రవర్తించిన తీరు, జట్టుతో వ్యవహరించిన పద్ధతి భారత క్రికెట్ చరిత్రలోనే అత్యంత దారుణమైన, చెత్త దశ. ఆటగాళ్ల మధ్య గొడవలు సృష్టించి తను చక్రం తిప్పాలనుకున్నాడు. దాని ఫలితంగా ఒకప్పుడు ప్రాణ స్నేహితుల్లా ఉన్న సహచరులు ఒకరితో ఒకరు మాట్లాడుకోవడం మానేశారు" అని భజ్జీ ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ విభజన వెనుక కుట్ర కోణం ఉండవచ్చని హర్భజన్ అనుమానం వ్యక్తం చేశాడు. ఆ సమయంలో ఆస్ట్రేలియాకు గట్టి పోటీ ఇవ్వగల ఏకైక జట్టుగా భారత్ ఉందని, అలాంటి జట్టును బలహీనపరిస్తే మైదానంలో ఓటమి ఖాయమనే వ్యూహంతో చాపెల్ ఉద్దేశపూర్వకంగానే ఇలా చేసి ఉండవచ్చని అభిప్రాయపడ్డాడు.చాపెల్ విధానాల వల్లే 2007 వన్డే ప్రపంచకప్‌లో టీమిండియా ఘోరంగా విఫలమైందని హర్భజన్ పరోక్షంగా తెలిపాడు. ఆ టోర్నీలో బంగ్లాదేశ్ వంటి చిన్న జట్టు చేతిలో ఓడి, గ్రూప్ దశలోనే భారత్ ఇంటిదారి పట్టడం అప్పట్లో పెను సంచలనం సృష్టించింది. సీనియర్ ఆటగాళ్లతో బహిరంగ విభేదాలు, వివాదాలతో నిండిన చాపెల్ కోచింగ్ శకం ఆ ప్రపంచకప్ వైఫల్యంతోనే ముగిసింది. హర్భజన్ తాజా వ్యాఖ్యలతో చాపెల్ కోచింగ్‌పై ఉన్న పాత వివాదాలు మరోసారి తెరపైకి వచ్చాయి.

# న్యూజిలాండ్‌లో దూబె దుమ్మురేపుతాడు..



-న్యూజిలాండ్‌లో దూబె బౌలింగ్ మరింత ప్రభావవంతంగా ఉంటుందన్న నాయర్

-నితీశ్ కంటే దూబెకు అంతర్జాతీయ అనుభవం ఎక్కువని వెల్లడి

-కీలక మ్యాచ్‌ల్లో బౌన్సర్లతో వికెట్లు తీసిన అనుభవం దూబెకు ఉందని వ్యాఖ్య

-దూబె ఎత్తు వల్ల విదేశీ పిచ్‌లపై అదనపు బౌన్స్ వస్తుందని వివరణ

-భారత జట్టు కూర్పునకు దూబె సరిపోతాడని అభిప్రాయం

న్యూజిలాండ్ పిచ్‌లపై భారత ఆల్‌రౌండర్ శివమ్ దూబె బౌలింగ్‌లో మరింత ప్రభావం చూపగలడని టీమిండియా మాజీ సహాయ కోచ్ అభిషేక్ నాయర్ అభిప్రాయపడ్డాడు. నితీశ్ కుమార్ రెడ్డితో పోలిస్తే దూబెకు అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో మెరుగైన అనుభవం ఉందని, బౌన్సర్లు వేయడంలో అతడికి మంచి సామర్థ్యం ఉందని పేర్కొన్నాడు. కీలక మ్యాచ్‌ల్లో దూబె రాణించిన తీరు కూడా అతడిపై నమ్మకాన్ని పెంచుతోందని తెలిపాడు.ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున నితీశ్ కుమార్ రెడ్డి బౌలింగ్‌లో మంచి ప్రదర్శన చేసినప్పటికీ.. టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో ఇప్పటివరకు ఆ స్థాయిలో తన పాత్రను నిరూపించుకోలేదని నాయర్ చెప్పాడు. మరోవైపు, ప్రపంచకప్‌లో కీలక సమయాల్లో దూబె బౌన్సర్లు, షార్ట్ పిచ్ బంతులతో ప్రత్యర్థి వికెట్లు తీసి సత్తా చాటాడని గుర్తుచేశాడు."దూబె పొడవైన బౌలర్. విదేశీ పరిస్థితుల్లో అతడి ఎత్తు వల్ల బంతికి అదనపు బౌన్స్ లభిస్తుంది. బ్యాటింగ్‌లోనూ అతడు భారీ షాట్లు ఆడగలడు.ప్రస్తుత భారత జట్టు కూర్పునకు అతడు బాగా సరిపోతాడు. అందుకే న్యూజిలాండ్ పరిస్థితుల్లో దూబె మరింత ప్రభావవంతంగా ఉంటాడని భావిస్తున్నా" అని జియోస్టార్‌తో నాయర్ పేర్కొన్నాడు.భారత స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ కూడా న్యూజిలాండ్‌పై కీలక పాత్ర పోషించగలడని నాయర్ విశ్లేషించాడు. ఆరంభంలో సీమ్, స్వింగ్‌కు పేసర్లకు అనుకూలత లభించే అవకాశం ఉందని..

ప్రజావీక్షణం
దినపత్రిక

# కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం

## - దర్శక, నిర్మాత శాంతి కుమార్

బ్రహ్మ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్ మీద శాంతి కుమార్ చిలుముల, రామానుజ రెడ్డి వంగపాటి నిర్మాణంలో శాంతి కుమార్ చిలుముల తెరకెక్కించిన చిత్రం '321'. ఉప శీర్షిక లవ్ మ్యారేజ్ వర్సెస్ అరెంజ్డ్. ఈ సినిమాలో మోహిత్, లావణ్య జంటగా నటించారు. ఈ చిత్రాన్ని అక్టోబర్ 23న విడుదల చేయబోతోన్నారు.. ఈ క్రమంలో బుధవారం నాడు చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించారు. అనంతరం చిత్రయూనిట్ మీడియాతో ముచ్చటించింది. ఈ కార్యక్రమంలో..దర్శక, నిర్మాత శాంతి కుమార్ మాట్లాడుతూ .. 'నాకు ఈ జర్నీలో తోడుగా నిలిచిన మోహన్ గారు, మయూర్ పట్నాల, మధ్రి రాజశేఖర్ రెడ్డి గారికి థాంక్స్. ఐటీ అనేది నా ప్రొఫెషన్, ఆర్ట్ అనేది నా ప్యాషన్. ఈ చిత్రంలోని ఆర్టిస్టులంతా కూడా అద్భుతంగా నటించారు. మాధవి గారి సహకారం ఎప్పటికీ మర్చిపోలేం. ఆమె ఇచ్చిన రిఫరెన్సులతోనే ఎంతో మంది ఆర్టిస్టుల్ని ఈ చిత్రంలో తీసుకున్నాం. కాల్విన్ జాయ్ మ్యూజిక్ బాగా వచ్చింది. మౌన శ్రీ గారు పాటలు రాయడమే కాకుండా ఈ సినిమాలో మంచి పాత్రను పోషించారు. మా సినిమా అద్భుతంగా వచ్చింది. కుటుంబ సమేతంగా చూసేలా మా చిత్రం ఉంటుంది. అక్టోబర్ 23న మా మూవీ రాబోతోంది. అందరూ చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.నిర్మాత రామానుజ రెడ్డి మాట్లాడుతూ .. "నేను ఇండస్ట్రీలో చాలా మంది వద్ద అసిస్టెంట్ కెమెరామెన్‌గా పని చేశాను. శాంతి కుమార్ గారితో నాకు ఎన్నో ఏళ్ల నుంచి అనుబంధం ఉంది. ఈ మూవీతోనే నేను నిర్మాతగా పరిచయం కాబోతోన్నాను. ఈ సినిమా బాగుంటుంది. ఈ చిత్రాన్ని కచ్చితంగా అందరూ ఎంజాయ్ చేస్తారు' అని అన్నారు.పబ్లిసిటీ డిజైనర్ వివా రెడ్డి మాట్లాడుతూ .. "321' టైటిల్, ఆ డిజైనింగ్‌లోనే కథ అంతా ఉంది. మూడు ముళ్లు, ఇద్దరు మనుషులు, ఒక జీవితం అని అర్థం వచ్చేలా డిజైన్ చేశాం. బ్రహ్మ ఆర్ట్ క్రియేషన్ లోగోని శాంతి కుమార్ గారు దగ్గరుండి డిజైన్ చేయించుకున్నారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన శాంతి కుమార్ గారికి థాంక్స్' అని అన్నారు.సంగీత దర్శకుడు కాల్విన్ జాయ్ మాట్లాడుతూ .. "321' చిత్రంలో శాంతి కుమార్ గారు ఓ పాట రాశారు. మౌన శ్రీ గారు బ్రేకప్ సాంగ్ రాశారు. ఈ మూవీనిలో రెండు పాటలు అద్భుతంగా ఉంటాయి. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా అందరినీ ఆకట్టుకుంటుంది' అని అన్నారు.లిరిక్ రైటర్ మౌన శ్రీ మాట్లాడుతూ .. "321' ఓ గొప్ప చిత్రంగా నిలుస్తుంది. ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా ఉంటుంది. ఎలాంటి బూతులు, అశ్లీల సన్నివేశాలు లేకుండా శాంతి కుమార్ ఎంతో క్లీన్‌గా సినిమాని తెరకెక్కించారు. ఇందులోని కథ గొప్పగా ఉంటుంది. ఈ సినిమాని థియేటర్‌లో చూడకపోతే చాలా మిస్ అవుతారు' అని అన్నారు.నటుడు శ్రీనివాస్ భోగిరెడ్డి మాట్లాడుతూ .. "321' సినిమా గొప్పగా వచ్చింది. ఇలాంటి మంచి మూవీని అందరూ ఆదరించాలి. మా చిత్రాన్ని మీడియా ముందుకు తీసుకు వెళ్లాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

# పెళ్లి పీటలెక్కనున్న 'హనుమాన్' హీరో..

## తేజ సజ్జా వివాహ ముహూర్తం ఫిక్స్!



టాలీవుడ్ యువ హీరో తేజ సజ్జా త్వరలో పెళ్లి చేసుకోబోతున్నాడు. డిసెంబర్‌లో రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో తన వివాహం జరగనున్నట్లు వెల్లడించాడు. నవంబర్‌లో నిశ్చితార్థం నిర్వహించి, ఆ తర్వాతి నెలలో పెళ్లి వేడుక జరగనుంది. తనది పెద్దలు కుదిర్చిన వివాహమని, తల్లిదండ్రులే సంబంధం ఖరారు చేశారని తేజ తెలిపాడు.తన వ్యక్తిగత జీవితాన్ని ఎప్పుడూ గోప్యంగా ఉంచే తేజ.. పెళ్లి వేడుకను కూడా నిరాడంబరంగా నిర్వహించాలని నిర్ణయించుకున్నాడు. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే ఈ వేడుకకు హాజరుకానున్నారు. ఉదయ్‌పూర్‌లో వివాహం అనంతరం హైదరాబాద్‌లో రిసెప్షన్ నిర్వహించనున్నారు.తనకు కాబోయే భార్య కుటుంబానికి సినీ పరిశ్రమతో ఎలాంటి సంబంధాలు లేవని తేజ వెల్లడించాడు. వారు టెక్నాలజీ రంగంలో ఉన్నారని, ఆమె ప్రస్తుతం తన తండ్రితో కలిసి పనిచేస్తోందని చెప్పాడు. అమెరికాలో పెరిగిన ఆమెకు సినీ ప్రముఖుల ప్రపంచం, ప్రచార హడావుడి గురించి పెద్దగా పరిచయం లేదని తెలిపాడు. ఆ విషయం తనకు బాగా నచ్చిందని, పెళ్లి తర్వాత కూడా ఆమె వ్యక్తిగత జీవితానికి గోప్యత ఉండేలా చూసుకోవాలనుకుంటున్నట్లు పేర్కొన్నాడు.తనకు కాబోయే భార్య వివరాలను మాత్రం తేజ వెల్లడించలేదు. ఆమె వ్యక్తిగత గోప్యతను కాపాడాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.'హనుమాన్' సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న తేజ సజ్జా.. ఆ తర్వాత 'మిరాయ్'తోనూ ప్రేక్షకులను అలరించాడు. సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ వ్యక్తిగత జీవితాన్ని మాత్రం కెరీర్‌కు దూరంగా ఉంచుతున్నాడు. ప్రస్తుతం ఆయన ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతున్న 'ది ట్రైటర్స్ తెలుగు' తొలి సీజన్‌కు హోస్ట్‌గా వ్యవహరిస్తున్నాడు.

# స్త్రీల రాజ్యమేలుతున్న పెన్నూరు గడ్డపై పవర్ వార్..

## కీర్తి సురేష్ 'అక్క' ట్రైలర్ అదుర్స్!



ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ తెరకెక్కించిన క్రైమ్ డ్రామా సిరీస్ 'అక్క' ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. నేషనల్ అవార్డు గ్రహీత కీర్తి సురేష్, టాలెంటెడ్ నటి రాధికా ఆప్టే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సిరీస్‌పై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. వైఆర్ఎఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించిన ఈ సిరీస్‌కు ధర్మరాజ్ శెట్టి రచన, దర్శకత్వం వహించారు. పూర్తిగా మహిళల చేతుల్లో సాగే ఒక విభిన్న రాజ్యాన్ని, వారి మధ్య జరిగే పవర్ పాలిటిక్స్‌ను ఈ సిరీస్‌లో ఆవిష్కరించనున్నారు. అక్టోబర్ 30 నుంచి ఈ సిరీస్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. ట్రైలర్ చూస్తుంటే.. పెన్నూరు అనే కల్పిత రాజ్యంలో గత 800 ఏళ్లుగా కేవలం మహిళలదే పూర్తి ఆధిపత్యం. ఇక్కడ కుటుంబాలు, వ్యాపారాలు అన్నీ మహిళల కంట్రోల్‌లోనే ఉంటాయి. కుటుంబంలో అత్యున్నత అధికారం చెలాయించే మహిళను 'అక్క' అని పిలుస్తారు. ప్రేమకు, పెళ్లికి సంబంధించి ఈ సమాజం కొన్ని ప్రత్యేకమైన నిబంధనలను పాటిస్తుంది. అయితే, రుద్ర (రాధికా ఆప్టే) రాకతో ఈ వ్యవస్థలో ఒక్కసారిగా మార్పులు చోటు చేసుకుంటాయి. రుద్ర అంచనాలు, ఆమె ఆశయాలు భవాని (కీర్తి సురేష్)తో తీవ్ర ఘర్షణకు దారితీస్తాయి. ఈ ఇద్దరు బలమైన మహిళల మధ్య జరిగే ఆధిపత్య పోరు, వంశాచారాన్ని కాపాడుకునే ప్రయత్నం వంటి అంశాల చుట్టూ ఈ కథ తిరుగుతుంది.ఈ చిత్రంలో తన్వి అజ్మి, మహేష్ మంజ్రేకర్, అన్నమన్ పుష్కర్, మోనికా పన్వార్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నెట్‌ఫ్లిక్స్, వైఆర్ఎఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ క్రైమ్ డ్రామా అక్టోబర్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'నా వైఫ్ మిస్సింగ్': చాలా ఏళ్ల తర్వాత మళ్లీ వరుణ్‌తో..

## శ్వేతాబసు ప్రసాద్ ఆనందం



-'నా వైఫ్ మిస్సింగ్'తో తెలుగులోకి రీఎంట్రీ ఇచ్చిన నటి

-ఇది తనకు గొప్ప కమ్‌బ్యాక్ అని వ్యాఖ్యానించిన శ్వేత

-'కొత్త బంగారు లోకం' తర్వాత మళ్లీ వరుణ్ సందేశ్‌తో కలిసి నటించడంపై సంతోషం

-తెలుగు చిత్ర పరిశ్రమలోకి రావడం సొంత ఇంటికి వచ్చినట్లుందని వెల్లడి

'కొత్త బంగారు లోకం' చిత్రంతో తెలుగు ప్రేక్షకులను అలరించిన నటి శ్వేతా బసు ప్రసాద్, సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ తెలుగు తెరపైకి పునరాగమనం చేశారు. 'ఆహా' ఓటీటీ వేదికగా రూపొందిన 'నా వైఫ్ మిస్సింగ్' అనే వెబ్ సిరీస్ ద్వారా ఆమె రీఎంట్రీ ఇచ్చారు. ఇది తనకు లభించిన ఒక అద్భుతమైన అవకాశమని, తిరిగి టాలీవుడ్‌లోకి రావడం సొంత ఇంటికి వచ్చినట్లుగా ఉందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.ఈ సిరీస్ ప్రమోషన్లలో భాగంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్వేతా బసు ప్రసాద్ మాట్లాడుతూ, "చాలా ఏళ్ల తర్వాత మళ్లీ తెలుగులో నటించడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ వెబ్ సిరీస్ నా కెరీర్?కు మంచి పునరాగమనం అవుతుందని భావిస్తున్నాను. ఇందులో నేను పోషించిన 'స్వప్న' అనే పాత్ర ఎంతో శక్తిమంతంగా ఉండటంతో వెంటనే నటించడానికి అంగీకరించాను" అని పేర్కొన్నారు. 'కొత్త బంగారు లోకం' తర్వాత మళ్లీ వరుణ్ సందేశ్‌తో కలిసి పనిచేయడంపై స్పందిస్తూ, "వరుణ్ నా సోల్ మేట్. ఇన్నేళ్ల తర్వాత మళ్లీ అతనితో కలిసి నటించడం ఒక మధురానుభూతి" అని అన్నారు.గత కొన్నేళ్లుగా తెలుగు చిత్ర పరిశ్రమకు దూరంగా ఉన్న శ్వేతా బసు ప్రసాద్, ప్రధానంగా హిందీ సినిమాలు, వెబ్ సిరీస్‌లపై దృష్టి కేంద్రీకరించారు. దర్శకురాలు స్వాతి అంకితభావంతో పనిచేసే వ్యక్తి అని, ఆమెతో కలిసి పనిచేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని శ్వేత తెలిపారు. ఈ అవకాశం కల్పించిన 'ఆహా' యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రేక్షకులందరూ ఈ సిరీస్?ను ఆదరిస్తారని ఆకాంక్షించారు. కాగా, ఈ వెబ్ సిరీస్ ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళ భాషలోనూ 'ఆహా' ఓటీటీలో అందుబాటులో ఉంది.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com